శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ సమీపంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీప్రమాణ స్వీకార కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై వారి సమక్షంలో ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. కమిటీలో చైర్మెన్ బొంతల రామకృష్ణారెడ్డి డైరెక్టర్స్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, బొడ్డుపల్లి శ్రీను, బుట్టి వెంకటేష్, కూరాకుల పుష్ప, ఎగే లింగస్వామి, అనుమాజు వెంకటేశ్వర్లు, గోలి శంకరయ్య, మేడి శేఖర్, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి, మహంకాళి నరసింహ, నాతి వెంకటేష్, బైకాని ముత్తయ్య, వరికుప్పల రవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ మరల అలివేలు రామిరెడ్డి, రైతుబంధు మండల చైర్మెన్ దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ఆవుల ఐలయ్య, కల్లూరి మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఆరోగ్యమిత్రలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ గత రెండు రోజులు హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన ఆరోగ్యమిత్రాలు ఆదివారం విధుల్లో చేరినప్పటికీ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న 15,600 వేతనాన్ని 28 వేలకు పెంచాలని, చనిపోయిన ఆరోగ్య మిత్రలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, టీఏ డీఏలు ఇవ్వాలని, ఏజెన్సీని రద్దుచేసి ఆరోగ్య హెల్త్ కేర్ ట్రస్ట్‌గా గుర్తించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డుల ఈ కేవైసీ బాధ్యతలను నిర్వర్తిస్తున్నందుకు అలవెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఇదేమి కాలం...!

- భానుడి భగభగ
- అల్లాడిస్తున్న ఉక్కపోత
- బయటకు రావాలంటే వణుకు
- డీహైడ్రేషన్.. వైరల్ ఫీవర్లతో ఇబ్బందులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అరేబియా సముద్రంలో వాయు కాలుష్యం ఏర్పడడం వల్ల వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుత వర్షాకాలంలో భానుడు భగభగలాడి ఉక్కపోతతో అల్లాడిస్తున్నాడు. ఉదయం నుంచి ఎండలు మండుతున్నాయి. మధ్యాహ్నం వచ్చిందంటే ప్రజలు బయటికి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుత అక్టోబర్ నెలలో పెద్ద ఎత్తున వర్షాలు పడాల్సి ఉండగా దానికి విరుద్ధంగా ఎండలు విపరీతంగా కాస్తున్నాయి. సాధరణ ఉష్ణోగ్రతల కంటే దాదాపు రెట్టింపు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సెప్టెంబర్ నెలలో 15 నుంచి 20 తేది లోపు అత్యధికంగా 35.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆ నెల చివరి వరకు ఈ నెలలో ఇప్పటివరకు 33 నుంచి 36 డిగ్రీల ఉష్ణోగ్రత గరిష్టంగా నమోదు అవుతుంది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలు విపరీతంగా కాస్తున్నాయి. రాత్రి వేళలో ఉక్కపోతలు, దోమల బెడదతో చిన్నా [illegible] వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారు. తెల్ల వారుజామున మళ్లీ చలి వేయ డంతో అ వస్థలు పడుతున్నారు. ఒకే రోజు ఎండలు చలి తీవ్రత రావడం కారణంగా వైరల్ ఫీవర్లతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ప్రతి ఇంట్లో ఒకరు లేదా ఇద్దరు తప్పకుండా వైరల్ ఫీవర్ బారిన పడి వైద్య సేవలు పొందుతున్నారు. రోజురోజుకు వైరల్ ఫీవర్ పెరుగుతుండడంతో ఆస్పత్రులన్నీ కిటకిట లాడుతున్నాయి.



గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయిన రోజులు

తేదీ	గరిష్టం	కనిష్టం
17.9.2023	34.0	24.6
18.9.2023	35.5	24.6
19.9.2023	35.0	25.0
20.9.2023	35.5	24.0
27.9 2023	34.0	24.4
28.9 2023	34.5	24.2
01.10.2023	34 5	23.6
05.10.2023	34.0	23.8
06.10.2023	34.5	24.0
07.10.2023	35.0	24.2
08.10 2023	33.0	24.4

దళితుల జీవితాలలో వెలుగులు నింపడానికే దళితబంధు

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దళితుల జీవితాలలో వెలుగులు నింపడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్‌లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కే. శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లగొండ నియోజక వర్గ పరిధిలో దళిత బందుకు ఎంపికైన 1,100 మంది లబ్ధిదారులకు అవగాహన కల్పించి ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత బంధు పథకం మొట్ట మొదటగా తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించి నియోజకవర్గంలోని మొత్తం 18 వేల మంది దళితుల కుటుంబాలకు ఈ పథకం అందించినట్లు తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలో మొదటి విడతలో 100 కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. దళిత బంధు రెండో విడతలో 1,100 మందికి లబ్ధి జరుగుతున్నట్లు చెప్పారు. ఇంకా విడతల వారీగా 10 నుంచి 12 విడుతలలో మొత్తం నియోజకవర్గంలోని 12,000 మంది దళిత కుటుంబాలకు దళిత బంధు పథకాన్ని అమలు చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ మాట్లాడుతూ దళిత బంధు పథకం ఒక బృహత్తర కార్యక్రమం అన్నారు. ఈ పథకం ద్వారా అనేక దళిత కుటుంబాలు బాగుపడ్డాయని తెలిపారు. ఈ పథకం ద్వారా యూనిట్‌లను ఏక మొత్తంలో కాక చిన్న, చిన్నగా ఏర్పాటు చేసుకోవచ్చు, లేదంటే ఒక గ్రూపుగా ఏర్పడి పెద్ద పెద్ద యూనిట్లను స్థాపించి ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. గతంలో తాను పనిచేసిన కరీంనగర్ జిల్లాలోని వీణవంక మండలంలో లబ్ధిదారులు మ్యానుఫ్యాక్చర్ యూనిట్‌లను స్థాపించి చాలా బాగుపడ్డారని తెలిపారు. దళిత బంధు పథకం సువర్ణ అవకాశం అన్నారు. ఏ వృత్తిలో ఉన్నవారు ఆవృత్తిలోనే కొనసాగి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బ గోని రమేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జునరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీఎల్ శ్రీనివాస్, ఎంపీపీలు కరీం పాషా, నాగుల వంచ విజయ లక్ష్మి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



దా కాఫ్ సినిమా ఫస్ట్ లుక్ లాంచ్.. పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే, కలెక్టర్ దర్శకుడు గౌతమ్ కృష్ణతో లబ్ధిదారులకు అవగాహన

జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత బంధు రెండవ విడత అవగాహన కార్యక్రమంలో నల్లగొండ నియోజక వర్గానికి చెందిన 1,100 మంది లబ్ధి దారులకు దళిత బంధు మంజూరు ప్రొసీడింగ్స్‌ను నల్గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్‌లు అంద చేశారు. ఈ అవగాహన సదస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన కరీంనగర్ జిల్లా వాసి జీఎస్. గౌతమ్ కృష్ణ అమ్మ ప్రొడక్షన్ స్థాపించి సినిమా డైరెక్టర్‌గా ఎదిగారు. జీఎస్.గౌతమ్ కృష్ణ దర్శకత్వంలో నిర్మిస్తున్న దా కాప్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్ కర్ణన్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వీణ వంక మండలంలోని బేతిగాల్ గ్రామానికి చెందిన దళిత బందు లబ్ధిదారుడు, దర్శకుడు జి. ఎస్ గౌతమ్ కృష్ణ ,నిర్మాత నిమ్మల సతీష్ ఆధ్వర్యం లో అమ్మ ప్రొడక్షన్ సంస్థను స్థాపించి, దళిత బందు యూనిట్ ద్వారా కెమెరా, ఇతర సామాగ్రిని గౌతమ్ కొనుగోలు చేసి సినిమా తీశారు. సినిమా పోస్టర్‌ను చూసి శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, దర్శకుడు జీఎస్.గౌతమ్ కృష్ణ, నిర్మాత సతీష్ నిమ్మలను అభినందించారు. ఈ సినిమాలో ప్రముఖ హీరో సుమన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, హీరోగా సుంకే దీక్షిత్ నటిస్తున్నారు. అప్పటి కరీంనగర్ కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ ప్రోత్సాహంతో దళిత బందు పథకం ద్వారా మంజూరు చేసిన చేసిన యూనిట్‌ను గౌతమ్ కృష్ణ వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడారు.



ఈ సినిమా మంచి స్థాయిలో ఆడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులను అభినందించారు. గౌతమ్ కృష్ణను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అయితే దళిత బంధు ద్వారా సక్సెస్ సాధించిన జీఎస్ గౌతమ్ కృష్ణను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ ఆదేశాల మేరకు గౌతమ్ కృష్ణ ను ఈ అవగాహన సదస్సుకు పిలిపించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న పలువురికి జీఎస్.గౌతమ్ కృష్ణ దళిత బంధు ద్వారా సినిమా దర్శకుడుగా ఎదిగిన వైనం హాజరైన ఎంతో మంది లబ్ధి దారులకు స్ఫూర్తి గా, ప్రేరణగా నిలించింది.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటా జీఎస్.గౌతమ్ కృష్ణ

దా కాప్ సినిమా తీస్తున్న దర్శకుడు జీఎస్.గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ దళిత బందు యూనిట్‌తో రెండు సినిమాలు తీశాను. చిన్నప్పటి నుంచి సినిమా తీయాలని తపన ఉండేది. కాని ఆర్థిక పరిస్థితుల్లో సాధ్యం కాలేదు. సీఎం కేసీఆర్ పుణ్యమా అని దళిత బంధు ప్రవేశపెట్టడంతో సినిమా కెమెరాలకు దరఖాస్తు చేసుకున్న అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్, ప్రస్తుత నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న కర్ణన్ దళిత బంధు యూనిట్ మంజూరు చేశారు. ఇప్పుడు రెండు సినిమాలకు దర్శకత్వం వహిస్తున్న. సీఎం కేసీఆర్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటానని, ఇప్పటివరకు రెండు సినిమాలకు దర్శకత్వం వహించానని, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మరిన్ని సినిమాలు చేస్తానని గౌతమ్ కృష్ణ అన్నారు.

నేడు మధ్యాహ్న భోజన కార్మికుల కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం మధ్యాహ్న భోజన కార్మికులతో ముట్టడిస్తున్నట్లు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరవదిక సమ్మె ఆదివారానికి 11వ రోజు కు చేరింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సునీత, లలిత, జుబేరా, అండా లు, వినోద తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తిప్పర్తిలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఆదివారం వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని 11 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి పోలగోని యాదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెమ్మ, సైదమ్మ, పద్మ స్వప్న, కలమ్మ, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

పోలీస్ బలగాల కవాత్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సంఘ విద్రోహ శక్తులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఉండేందుకు ప్రజలకు పోలీసులు అండగా మేమున్నామని చాటి చెప్పేందు కోసం ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 60 మంది బలగాలతో సీఐ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రహదారులపై పోలీస్ బలగాల కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎస్సై వీరబాబు, పీఏపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'అల్పాహారం ఎన్నికల స్టంట్ కాకుండా చూడాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించడం హర్షణీయమని, కానీ ఈ పథకం ఎన్నికల స్టంట్ కాకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్‌నాయక్ కోరారు. ఆదివారం ఆయన హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒకటి నుండి పదవతరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించటాన్ని ఎస్ఎఫ్ఐ ఆహ్వానిస్తుందన్నారు. కానీ ఈ పథకం అమలులో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. అందరు విద్యార్థులు కలిసి ఒకే చోట సహభక్తి భోజనం చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా ఈ పథకం అక్షయ పాత్ర, ఇస్కాన్ లాంటి సంస్థలకు అప్పచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అలా చేస్తే నాణ్యమైన అల్పాహారం అందకుండా నాసిరకంగా అల్పాహారం అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, లోకేష్, పవన్, మహేష్, ఉపేందర్, తరుణ్, రవి పాల్గొన్నారు.

12న ఆర్థోపెడిక్ ఉచిత మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎంవీఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ దినోత్సవం సందర్భంగా మోకాళ్ళు, కీళ్ల నొప్పులు, ఎముకలు వెన్నునొప్పితో బాధపడుతున్న వారికి అక్టోబర్ 12 గురువారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవీఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పీ. నర్సిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మల్లు అరుణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ రాంమనోహర్ పాల్గొంటారు. బీఎన్‌డీ, ఇతర పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, నేషనల్ ఫంక్షన్ హాల్ దగ్గర, దేవరకొండ రోడ్, నల్లగొండ నందు, లేదా ఫోన్ నెంబర్లను 9490098311 సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వంగల నవీన్ రెడ్డి (35) రోజు మాదిరిగానే ఆదివారం వ్యవసాయ పొలం వద్ద మోటారు కరెంటు తీగలు సరిచేస్తుండగా ప్రమాణ శాతం కరెంట్ షాక్కు గురైనాడు. అక్కడే ఉన్న భార్య వంగాల గౌతమి కేకలు వేయగా అక్కడే ఉన్న ఇద్దరు అతనిని కారులో ఏరియా హాస్పిటల్ తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గౌతమి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై నరసింహులు తెలిపారు.

గుండెపోటుతో హోంగార్డు మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



గుండెపోటుతో హోంగార్డు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన హోంగార్డ్ వెంకటేశ్వర్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు అర్ఐ వాసికర్ల నరేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్య క్రియల నిమిత్తం ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్య క్రమంలో నల్గొండ హోం గార్డ్ ఇంఛార్జి హెడ్ కానిస్టేబుల్ రాంబాబు. మిర్యాలగూడ సబ్ డివిజన్ అధ్యక్షులు కోడిరెక్క కిరణ్,, నరసింహ,కొండల్, గోపి, మధు, రమణ, హతిరామ్, వనం వెంకట్, అక్రంలు సంతాపం ప్రకటించారు.

సమస్యలు పరిష్కరించాలని కార్మికుల నిరసన

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం నల్ల బ్యాడ్జీలతో మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం సమ్మె నోటీసు అందజేసిన కార్మికులను చర్చలకు పిలిచి సమ్మె డిమాండ్‌ను పరిష్కరించాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సన్నద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రుద్రవరం నరసింహ, పాల లక్ష్మయ్య, జడల నరసింహ, బాకీ అండాలు, జిట్ట మణెమ్మ, జిట్ట వెంకన్న, బొడ్డు యాదయ్య, మేడి శోభ ,పోకల ముత్తయ్య, రుద్రవరం అందాలు, గోలి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మర్రిగూడ

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు 14వ రోజు సమ్మెలో భాగంగా ఆదివారం ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి నిరసనగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, భీమనపల్లి అరుణ,సుజాత, కౌసల్య,మంజుల, ఎస్‌కే. సైదాబీ, విజయమ్మ, అలివేలుమంగ, దుర్గమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ తిప్పర్తి మండల నాయకురాలు మంత్రాల మంగమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు టి.పార్వతమ్మ, పుల్లెంల పుష్ప, ప్రేమలత, రుద్రమ్మ,యాదమ్మ, కుల్సింది విజయ, శైలజ, కే.యాదమ్మ, దనమ్మ,పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : ఆశా వర్కర్లకు బీజేపీ అండగా ఉంటుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతవత్ లాలునాయక్ అన్నారు. ఆదివారం ఆర్డీవో కార్యాలయం ముందు ఆశా వర్కర్ల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఆశా వర్కర్లకు మధ్యాహ్న భోజనంతో సహా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య సాగర్, గోపి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న ముదిరాజుల ఐక్యత వేదికకు అడవిదేవులపల్లి మండల లోని వివిధ గ్రామాల నుండి ముదిరాజులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ జిల్లా నాయకులు కేశ బోయిన కొండలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ తుమ్మల కొండలు, పెనుబల్లి రవి ,బొమ్మ కంటి కొండలు,పిల్లి శ్రీను, పూజల బాబా,తుమ్మల సైదయ్య, గువ్వల వెంకటేశ్వర్లు,పిల్లి సైదయ్య, పిల్లి చిరంజీవి, పూజల నరసింహారావు, పిల్లి పుల్లారావు తదితరులు బయలుదేరి వెళ్లారు.

నార్కట్‌పల్లి : జనాభా ప్రతిపాదికన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ. ఆదివారం నిర్వహించిన హైదరాబాద్ సభకు మండలంలో ముదిరాజులు హైదరాబాదుకు తరలి వెళ్లారు. ముదిరాజు నాయకులు, మాజీ ఎంపీటీసీ గాలి నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో తమ వాటా ఎంతో రాజకీయంగా నాయకత్వం ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండాయి సొసైటీ అధ్యక్షుడు నక్క స్వామి, వెంకన్న, దేశగాని వెంకటేశ్వర్లు, శేఖర్, అంజయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం నీలాయి గూడెం గ్రామం నుండి ఆదివారం హైదరాబాద్‌లో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరమహాసభకు దాదాపుగా వందమందికిపైగా ఆత్మగౌరసభను విజయవంతం చేసేందుకు ముదిరాజుల ఐక్యతను చాటేందుకు ఒక్కటిగా కలిసి ముదిరాజు సోదరులు బయలుదేరరారు. ఈ కార్యక్రమంలో ఛాగంటి సత్యం, తూటిపల్లి అంజయ్య, తిరుపతయ్య, సై దులు, నాగయ్య శ్రీను, రాజు, నర్సయ్య, ముదిరాజ్ కుల సభ్యులు అధిక సంఖ్యలో సభకు బయల్దేరి వెళ్లారు.

పెద్దవూర : హైదరాబాద్ జింఖానా స్టేడియంలో ఆదివారం నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజవంతం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి నార్ల శ్రీనివాస్ కోరారు. స్థానిక పెద్దవూరలో ఆదివారం సమావేశానికి వెళుతూ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు అదుర్తి లింగయ్య, బుక్క సైదులు, ఎల్లయ్య, కొండలు, ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు గృహలక్ష్మీ ప్రొసిడింగ్ కాపీల పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని విజయ గార్డెన్‌లో నేడు ఉదయం 9 గంటలకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షునిగా గిరిబాబు

నవతెలంగాణ-చండూర్



పద్మశాలి పట్టణ అధ్యక్షుడిగా మాజీ సర్పంచి కోడిగిరి బాబును ఆదివారం శ్రీ మార్కండేయ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో పద్మశాలీలు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.

వికలాంగులకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వికలాంగులకు ఆసరా పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం వికలాంగుల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నక్క అశోక్, ఉపాధ్యక్షులు పరిపాటి గోపాల్, ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ళ వెంకన్న, బురాన్ బాబా, హాజీ బాబా, గడ్డం ఉపేందర్, దండిగా రాములులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం టీడీపీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జగన్ మోహన్‌రెడ్డి చీకటి పాలనకు నిరసనగా అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్‌వీ.యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికారప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మచ్చ సైదులు, నల్గొండ పట్టణ ప్రధానకార్యదర్శి గోగుల నాగరాజు, దాడి మధుసూదన్‌రెడ్డి, గంగాధర స్వరాజ్, భూతం వెంకటయ్య జనార్దన్ రెడ్డి, అండెం తిరుపతయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో స్నేహితుడి గొంతుకోసిన యువకుడు

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

మద్యం మత్తులో స్నేహితుడి గొంతు కోసి పరారైన ఘటన నాగార్జునసాగర్‌లో జరిగింది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం 7.30 గంటలకు హిల్ కాలనీకి చెందిన పుట్టపాక విష్ణువర్ధన్(28) బుద్ధ వనంలో సూపర్వైజర్‌గా పనిచేసున్నాడు. తను డ్యూటీలో ఉండగా సాయంత్రం 5 గంటలకు హిల్ కాలనీకి చెందిన తన చిన్ననాటి స్నేహితుడు అయిన నల్లగంతుల నితిన్ అనే వ్యక్తి ఫోన్ చేసి రమ్మని పిలవగా విష్ణువర్ధన్ అక్కడికి వెళ్లేసరికి అతను మద్యం తాగుతూ, తన గురించి చెడు ప్రచారం చేస్తున్నాడని మనసులో పెట్టుకోని గొడవ పెట్టుకోవడంతో ఇద్దరికీ వాగ్వాదం జరిగింది. మద్యం మత్తులో నితిన్, తన దగ్గర ఉన్న బ్లేడు సహాయంతో విష్ణువర్ధన్ మెడపై కోసి పారిపోయాడు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి నిందితుడిని ఆదినంలోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

బియ్యం, నిత్యావసర సరుకుల వితరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అక్కేనపల్లి గ్రామానికి చెందిన ఆకుల రవి రోడ్డు ప్రమాదంలో మరణించిగా ఆ కుటుంబానికి ఆదివారం మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకుల రవి కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ఆపద్బాందావులు ఫౌండేషన్ సభ్యుల సహకారంతో 50 కేజీల బియ్యం, 14 రకాల నిత్యవసరకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ మాట్లాడుతూ బీద కుటుంబానికి సహకారం అందించుటకు ముందుకు రావడం అభినందనీయమని, సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఈదులకంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనధికారికంగా పద్మశాలి అధ్యక్ష కమిటీ

నవతెలంగాణ-చండూర్

స్థానిక శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నూతన పద్మశాలి సంఘం అధ్యక్షునిగా ఓ వ్యక్తిని నియమించడం పట్ల ఆ సంఘం సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ ఎన్నిక అనధికారికంగా జరిగినట్లు, సంఘం నిబంధనలు పాటించకుండా,ఏకపక్షంగా జరిగినట్లు సంఘం సభ్యులు ఆదివారం పద్మశాలి సంఘం సమావేశంలో తెలిపారు. పద్మశాలి సంఘం అధ్యక్షునిగా ఈనెల 29న సంఘం ఎన్నిక అధికారికంగా జరిగినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, పులిపాటి ప్రసన్న,జూలూరు ఆంజనేయులు, గుంటి వెంకటేశం,బిక్షమయ్య, నరసింహ నగేష్ తదితరులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
సోమవారం | అక్టోబర్ 09. 2023 | www.navatelangana.com

గాదరి కిశోర్‌కుమార్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి ఎమ్మెల్యేగా మూడోసారి గాదరికిశోర్‌కుమార్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ సాంస్కృతిక విభాగం గాయకుడు గిలకత్తుల రమేష్‌గౌడ్ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడారు.ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు ఇష్టం వచ్చిన మాటలు మాట్లాడుతున్నారన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే ప్రతిపక్షాలకు ప్రజలు గుర్తొస్తారని, అయిపోయిన తర్వాత మళ్లీ ఇంట్లో కూర్చుంటారన్నారు. ఈ ప్రతిపక్షాలకు ప్రజల మీద ప్రేమ కాదు పదవుల మీద ప్రేమ ఉండి కపట ప్రేమను చూపిస్తూ మాయమాటలు చెబుతూ మేము అది చేస్తాం ఇది చేస్తామని చెప్పడం పరిపాటిగా మారిందన్నారు.



శ్మశానవాటిక ప్రహరీపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని కొత్తఅప్పన్నపేట గ్రామంలో శ్మశానవాటిక ప్రహరీ పనులకు సర్పంచ్ ఎడవల్లి చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి నిధుల నుండి రూ. 4లక్షలతో పనులను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటరెడ్డి, మదార్, చిలుకారెడ్డి, గుర్వయ్య, శ్రీనివాస్, అంజయ్య ఎస్‌కె.మీరా, వెంకన్న, మేరా రామారావు, తదిరులు పాల్గొన్నారు.



ఒకే కుటుంబం నుండి ఇద్దరికి కానిస్టేబుల్ కొలువులు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఒకే కుటుంబానికి చెందిన అక్కా తమ్ముడు కానిస్టేబుల్ కొలువులు సాధించి గ్రామంలో సంచలనం సృష్టించారు. సూర్యాపేట మండలపరిధిలోని రామ చంద్రపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి మారం చంద్రారెడ్డి, నిర్మల దంపతుల కూతురు తేజస్వి, కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి పోలీస్‌ఉద్యోగానికి ఎంపికయ్యారు. వీరిది సామాన్య రైతు కుటుంబం. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో విజయం సాధించారు.ఒకేసారి కుటుంబంలో ఇద్దరికీ కానిస్టేబుల్ కొలువులు రావడంతో తండ్రి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ..పిల్లలా చదువుల కోసం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నట్టు తెలిపారు. తన పిల్లలు పై చదువులు, చదవాలనే ఉద్దేశంతో వాళ్ల చదువులకు చేసిన కృషి ఫలితంగా కానిస్టేబుల్ ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన తేజస్వి, శ్రీకాంత్‌రెడ్డిలకు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చెరుకు సత్యం, మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, నర్రా అంజయ్య,జలగం సత్యం, తదితరులు అభినందనలు తెలిపారు.




బీఆర్ఎస్ లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా యడ్లపల్లి

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ నియోజకవర్గ లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది యడ్లపల్లి వెంకటేశ్వర్లు నియ మితుల య్యారు. ఆదివారం పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. అదే విధంగా సహాయ అధికార ప్రతి నిధులుగా సెగ్గెం వెంకటా చలం, షేక్ నాగుల్ పాషాలను నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని అధికార ప్రతినిధులు వివరించాలని కోరారు.అధికార ప్రతినిధిగా నియమితులైన యడ్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగార్జునరావు, బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు చింతకుంట్ల రామిరెడ్డి, బీ ఆర్ఎస్ లీగల్ సెల్ సీనియర్, జూనియర్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను తప్పనిసరిగా నెరవేరుస్తామని తెలిపారు.





పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థి ఉద్యమాలకు పురుడు పోసిన కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల 1981 – 84 బ్యాచ్ బీఏ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. కళాశాల చదువు పూర్తి చేసుకుని నాలుగు దశాబ్దాలైనతర్వాత వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్న ఆరు పదుల వయస్సు దాటిన మిత్రులందరూ కలుసుకొని సంబురాలు నిర్వహించుకున్నారు. కళాశాలల నాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి ఉద్యమాల్లో ఈ బ్యాచ్ ప్రత్యేక గుర్తింపు పొందినట్లుగా నేటికీ కళాశాల చరిత్ర చెబుతుంది.తొలుత ఆ బ్యాచ్ లో మృతి చెందిన గడ్డం విద్యా సాగర్ రెడ్డి తోపాటు పలువురికి ఘనంగా నివాళులర్పించారు. ఉన్నత స్థానాల్లో ఉన్న విద్యార్థులను చూసి గురువులు గర్వంగా ప్రసంగించారు. తమకు విద్యా బుద్ధు లు నేర్పిన నాటిగురువులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ బరతారావు, రంగారావు ప్రసన్నాంజనేయులు ,అందే సత్యం ,మేరీ కుట్టి జోసెఫ్‌లను శాలువాలు ఘనంగా సత్కరించారు ఈ కళాశాలలో చదువుకోవటం తమ అదృష్టమని గురువులు తమకు విద్యతోపాటు సంస్కారాన్ని కూడా నేర్పారని సమాజం పట్ల గురుతరమైన బాధ్యతను అవగతం చేశారని పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కే రమేష్, తుమ్మ ప్రసాద్, కేవీ.శశిధర్, కోనేరు శ్రీనివాసరావు, వక్కావంతుల నాగార్జున, ఎన్.రాంరెడ్డి, పందిరినాగిరెడ్డి, కోడారు రాణి, విజయ, ఇందిర, నర్సింహారావు, రాఘవరావు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు శిరిడిసాయి నగర్ నందు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అభివృద్ధి నిధులు 8 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణపనులకు స్థానిక వార్డు కౌన్సిలర్, కర్రి శివ సుబ్బారావు ఆధ్వర్యంలో విచ్చేసిన పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్ నిధులతో పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కౌన్సిలర్ కర్రి శివా, సుబ్బారావు మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కోల్లా.కోటిరెడ్డి, లంకెల నిరంజన్, ఉప్పలపాటి సారధి, మట్టపల్లి నాగేశ్వరావు, నరసింహ, రామారావు, ముంద్రా మల్లికార్జున,కట్ల లింగారావు, బత్తినేని రవి,కోటేశ్వరావు, ఓరుగంటి నాగేశ్వరావు, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న, ఎల్లయ్య, భాషా, కొండలు, జయరాజు, హజాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే జీవితానికి వెలుగు

- కేసీఆర్ కృషితోనే విద్యారంగ అభివృద్ధి
- కార్పొరేట్‌కు దీటుగా సర్కారు బడులు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

విద్యతోనే జీవితానికి వెలుగు వస్తుందని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోనే విద్యారంగ అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్న ఏకైక రాష్ట్రం దేశం లో తెలంగాణ మాత్రమేనన్నారు.శనివారం రాత్రి సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలంలో ఐలాపురం గ్రామం వద్ద రూ.4.2 కోట్లతో నిర్మించిన టీటీడబ్ల్యూ ఆర్‌జేసీ బాలికల పాఠశాల, కళాశాలలో ప్రారంభించారు.ముందుగా మంత్రిని విద్యార్థులు ఘనంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి విద్యతోనే సాధ్యమని అందుకే కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏదైనా సమాజంలో వెనుకబాటు తనానికి విద్య లేక పోవడమే కారణమన్నారు.ఈ కళాశాలకు కాంపౌండ్‌వాల్,రోడ్డు నిర్మాణం, సోలార్ స్ట్రీట్ లైట్లు, ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు కూడా చేయడానికి అన్ని నిధులు మంజూరు చేశామన్నారు.త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సంజీవ్‌నాయక్, సర్పంచ్ సునీత, కళాశాల ఆర్సీ క్ష్మయ్యవైస్‌ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ మంజుల, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బహుజన విప్లవవీరుడు సర్వాయి పాపన్నగౌడ్



నవతెలంగాణ-నాగారం

బహుజన విప్లవవీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు.ఆదివారం నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపైన జెండా ఎగరవేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ తెలంగాణ అన్నారు.స్వరాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మహనీయుల విగ్రహావిష్కరణలు చేసుకోవడం శుభ పరిణామమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌సీ డైరెక్టర్ బండి సాయిన్న గౌడ్, సినీ హీరో జైహింద్‌గౌడ్, రవీందర్‌గౌడ్,నిర్వాహకులు గోడిశాల వీరేందర్‌గౌడ్, మొగుళ్ళ రమేష్‌గౌడ్, బండి మహేష్, మొగుళ్ళ అమరేందర్, బండి వెంకటేశ్వర్‌గౌడ్, సర్పంచ్ పేరాల సరిత యాదగిరి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లేట్లపల్లి ఉప్పలయ్య, రైతుసమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, పొదిల రమేశ్, గుణగాని రాములు, యానాల రాంరెడ్డి, రెడ్డి అంజయ్య, చిల్లర చంద్రమౌళి, దోమల బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

నవతెలంగాణ-మునగాల

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు.ఆదివారం మండ లంలోని కలకోవ గ్రామంలో పార్టీ జనరల్ బాడీ సమావేశం కుంభజడ వెంకట కోటమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ రాజకీయ విలువలు దిగజార్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీతో లోపాయికారింగా రాజకీయ ఒప్పందాలు చేసుకుంటున్నాయని విమర్శించారు. విధానాలు లేని రాజకీయాలు అనుసరిస్తూ ప్రజలని మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లయ యాదవ్ తప్పుడు విధానాలు అనుసరిస్తున్నారని విమ ర్శించారు.మలయ్య యాదవ్‌ను వ చ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి చందాచంద్రయ్య, మండలకమిటీ అనంత గురవయ్య,షేక్‌సైదా, మండవవెంకటాద్రి, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు మండ వ వెంకన్న, సురభి వెంకటనారాయణ, పారకొట్ల లింగయ్య, లింగయ్య, గన్నా వెంకటేశ్వర రావు, మండవ లింగయ్య, మండవ వెంకటరావమ్మ, మాజీ సర్పంచ్ మండవ పార్వతమ్మ మాజీ ఎంపీటీసీ సురభి రేణుక, పాల్గొన్నారు.



ఆశావర్కర్లకు రూ. 8 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఎదుట జరుగుతున్న ఆశాల సమ్మెలో ఆదివారం ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, అర్బన్ ప్రాంతంలో గర్భిణులు మొదటి నెల నుండి డెలివరీ అయ్యే వరకు బాధ్యతగా పనిలోకి వచ్చిన ఆశాలు, ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి పనిని టీబీ, లెప్రసి, షుగర్, బీపీ, ఇతర అన్ని జబ్బులకు పరీక్షలు చేయించి మందులు ఇచ్చి సర్వీస్ చేస్తున్నారని తెలిపారు.గతంలో గర్భిణుల వరకే పని చేసి ఉదయం నుండి రాత్రి వరకు సమయం సందర్భంగా లేకుండా పని చేస్తూ ఒత్తిడికి గురువుతున్నారని వాపోయారు. చదువు లేకున్నా సరే అని మంత్రసాని పనితో మొదలై అనేక శిక్షణలు పొంది రికార్డులు రాసే పని కూడా చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఆశావర్కర్ల పనిభారాన్ని దృష్టిలో పెట్టుకొని వేతనం పెంచి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలివ్వాలని, అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత, రమణ, త్రివేణి,మణెమ్మ,లలిత,మంగ పాల్గొన్నారు.

తమ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట 15 రోజులుగా సమ్మెలో భాగంగా ఆశాల సంఘం జిల్లా అధ్యక్షురాలు నకిరేకంటి కవిత ఆధ్వర్యంలో ఆదివారం భిక్షాటన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశాల సంఘం మండల అధ్యక్షురాలు మామిడి లక్ష్మీ, గోవర్ధన, పద్మ, రాధ, సుజాత, లలిత, సైదమ్మ, ఇందిర, సత్యవతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





సర్వాంగసుందరంగా ముస్తాబవుతున్న గ్రామాలు

నవతెలంగాణ-చిలుకూరు

సర్వాంగ సుందరంగా అన్ని గ్రామాలు ముస్తాబవుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్ అన్నారు.ఆదివారం మండలంలోని రామచంద్రనగర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్‌ను ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9ఏండ్లలో ఉచిత కరెంటు,దళితబంధు,బీసీబంధు, షాదీముబారక్, ప్రతి రైతుకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్, ఎకరానికి పెట్టుబడి సహాయంగా కారుకు 5000 రూపాయలు వంటి పథకాలతో తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

రూ.60వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి బాలస్వామి వ్యవసాయ పనులకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా పడి నాలుగురోజుల కింద గాయాలపాలయ్యాడు. అతని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స నిమిత్తం గ్రామస్తులు రూ.60వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.



రూ.32,800 ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన సాయికరుణ కొంతకాలంగా కిడ్నీ గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న విషయం అన్నమయ్య భజన మండలి వారికి తెలిసింది.కరుణకు భర్త లేకపోవడం, ముగ్గురు ఆడపిల్లలు ఉండడం, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఆకుల రాము రజిని దంపతులు అడ్మిన్‌గా ఉన్న అన్నమయ్య భజన మండలి వారు రూ.32,800 ఆర్థికసాయం అందజేశారు. వీరిలో కొట్టు శ్రావణి రాజేష్ దంపతులు రూ.12300, కోన హేమంత్ శృతి దంపతులు రూ.10000, గుండా సుశీల రూ.5000, పొదల సురేష్ సునీత రూ.2000, వెన్న తిరుపారెడ్డి, ఆకులరాము, సాయికిరణ్ రూ.1000చొప్పున, పోలీస్ సాయి కొండయ్య రూ.1500 ఆర్థికసాయం అందజేశారు.ఆర్థికసాయం అందజేసిన వారికి అన్నమయ్య భజన మండలి తరపున బాచి మంచి కొండయ్య,చప్పిడిభిక్షం,బి.రామారావు,వెంకటేశ్వర్లు, ఎం.నాగేందర్, కె.నాగేశ్వరరావు, శ్రీను దాతలకు అభినందనలు తెలిపారు.

రూ.కోటికి పైగా అప్పులు చేసి ఆటో ఫైనాన్సర్ పరార్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని 13వ వార్డు మానసనగర్‌కు చెందిన శ్రీనివాస్‌సింగ్ ఠాగూర్ అనే వ్యాపారి కోటి రూపాయలు పైగా అప్పు తీసుకొని రాత్రికి రాత్రే పరారైన సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బాధితులు తెలిసిన వివరాల ప్రకారం...ఠాగూర్ మానసనగర్ కాలనీలో సొంతిండ్లు కట్టుకుని కొత్త బస్టాండ్ వద్ద విజయ ఆటో ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ పలువురికి నమ్మకంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో అతడు కాలనీలో ఉన్న మిత్రులందరి దగ్గర దాదాపు 15 మంది దగ్గర నుండి కోటి రూపాయలు పైగా అప్పు కావాలని తీసుకొని ఎవరికి చెప్పకుండా ఉడయించాడు. అప్పిచ్చినవారు ఆందోళన చెంది బాధితులందరూ ఆదివారం ఆ వ్యాపారి ఇంటికి చేరుకొని భార్యను డబ్బుల విషయంపై నిలదీయగా కొన్ని ప్లాట్లు ఉన్నాయని అవి విక్రయించి మీకు న్యాయం చేస్తానని చెప్పడం జరిగిందని బాధితులు పేర్కొన్నారు.కాగా తాము ఇబ్బందులకు గురి చేస్తున్నామని ఆరోపిస్తూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని బాధితులు పేర్కొంటున్నారు.తమ డబ్బులతో ఉడాయించిన ఠాగూర్‌ను అరెస్టు చేసి న్యాయం చేయాలని బాధితులు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రమాదరహిత కాంపోజిట్ సిలిండర్‌ను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అక్కడ కూడా ఇండియన్ గ్యాస్ నూతనంగా వినియోగదారులకు ప్రవేశపెట్టిన 10 కేజీల కాంపోజిట్ సిలిండర్లు ప్రమాద రహితమని సూర్యాపేట ఖమ్మం జిల్లాల సేల్స్ ఆఫీసర్ అంకుర్ అన్నారు ఆదివారం పట్టణంలోని వాసుదేవ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో నూతనంగా 10 కేజీల కాంపోజిట్ సిలిండర్‌ను వినియోగదారులకు పంపిణీ చేశారు.ప్రస్తుతం మనం వినియోగిస్తున్న స్టీల్ బాడీ కాంపోజిట్ సిలిండర్లు వాటితో పోల్చుకుంటే నూతన కాంపోజిట్ సిలిండర్లు 50 శాతం తేలికైనవన్నారు. సిలిండర్‌లో గ్యాస్ ఎంత శాతం ఉందో సిలిండర్‌ను చూస్తే అంచనా వేయొచ్చన్నారు.సిలిండర్ మెటీరియల్ తో చేయబడింది కాబట్టి తుప్పు పట్టే అవకాశం లేదన్నారు.వంటగదిలో మరకలు పడవన్నారు.అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువ అన్నారు. వాసుదేవ ఇండియన్ గ్యాస్ వారు కవిత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అవసరమైన వారికి సిలిండర్లు పంపిణీ చేస్తామన్నారు.



రెండో విడత గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కాసర్లపాడు గ్రామంలో రెండో విడత గొర్రెలను లబ్దిదారులకు ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి అర్జున్, బీఆర్ఎస్ నాయకులు మెండేసురేష్‌యాదవ్, రాజుయాదవ్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1982–83 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.సుమారు ఆ బ్యాచ్ విద్యార్థులు 40 మంది పాల్గొని వారి స్మృతులను నెమరేసుకున్నారు.ఆత్మీయ ఆలింగనాలతో పలకరించుకున్నారు. సుమారు 40 ఏండ్ల తర్వాత అందరూ ఒకచోట చేరి ఎంతో ఉత్సాహంగా ,ఆనందో త్సవాల నడుమ సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి గురువులు మల్లె కృష్ణమూర్తి,భీమిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి,కొండే సుధాకర్‌రెడ్డి, భీమిరెడ్డి వెంకటరెడ్డి, ఓరుగంటి అంతయ్య, ఆకారపు రామయ్య, ఓరుగంటి సత్యనారాయణ ,పోలవరపు సంతోష్‌లను పూలమాలలు, బొకే, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గురువులు పూర్వ విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.యాకయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన బుద్ధా శ్రీనివాస్, ఎం.సురేందర్‌రావు, ఓరుగంటి శోభన్‌బాబు, అంబటి రమేశ్, జి.రమేష్, ఎల్.సోమయ్యలకు పూర్వవిద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, సర్పంచ్ పాకరేణుక వెంకన్న ఆదివారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జుమ్మిలాల్, ఉపసర్పంచ్ జాన్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ నర్సింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కొమ్ము భిక్షం, పంచాయతి కార్యదర్శి మంగ తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



నేడు జరగనున్న చలో హైదరాబాద్ ఇందిరా పార్కువద్ద జరిగే వికలాంగుల మహాధర్నాలను జయప్రదం చేయాలంటూ రెడ్డి నాయక్ తండ గ్రామంలో ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యం ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారు 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ఆమోదించిన సౌకర్యాలు ఏవి అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మహిళ విభాగం జిల్లా కన్వీనర్ కొత్త లలిత జిల్లా నాయకురాలు కున్సోత్ అనసూయ జిల్లా నాయకులు ఇస్లావత్ లింగ నాయక్, భూక్య రావోజీ, భూక్య లింగయ్య, భూక్య మాలు, కుల్సోత్ శివలాల్, గుగులోత్ వీర లాల్ , భూక్య మహేందర్ భూక్య వీరమ్మ లు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో ప్రారంభమైన ప్రజాచైతన్య యాత్ర

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలంలో ధర్మోజి గూడెం, ఎల్లంబావి, ఎల్లగిరి, బోర్రైలగూడెం, మల్కాపురం, తూప్రాన్ పేట గ్రామాలలో కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కేవలం నాలుగు కుటుంబాలకే పరిమితమైందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలకు కోరారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,చౌటుప్పల్ మండల,టౌన్ పార్టీల అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో కష్టపడితే ఏదైనా సాధించొచ్చు

- తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకులాభరణ కృష్ణమోహన్ రావు

నవతెలంగాణ-బొమ్మలరామారం



లక్ష్యాన్ని సాధించాలని ఆశయంతో ఉన్నతమైందని విద్యార్థి దశలో లక్ష్యంతో కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుల భరణ కృష్ణ మోహన్ రావు అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్ గ్రామంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాన్ని సాధించాలని ఆశయంతో ఉన్నతమైందని విద్యార్థి దశలో లక్ష్యంతో కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని, క్రీడలు శరీరిక దృఢత్వం ఏకాగ్రతకు పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్మీడియట్ తోను, డిఫెన్స్ ఆర్మీ కోర్సులతోనూ అదనంగా అభ్యసించడం గొప్ప అవకాశం అన్నారు.విద్యార్థి దశలోనూ క్రమశిక్షణతో పాటుగా కాలమానపట్టికను రూపొందించుకునే సమయపాలన లో ముందుకు సాగినప్పుడే గొప్పగా ఎదిగే అవకాశం ఉందన్నారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు.హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కోరె రాజ్ కుమార్ కృష్ణ మోహన్ రావు కు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, డిఫెన్సీ చీఫ్ మెంబర్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ మొగిలి, వైస్ ప్రిన్సిపాల్ అంజయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశాల వంటావార్పు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతి తప్పదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో గత రెండు వారాలకు పైగా చేస్తున్న సమ్మెలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు వంట వార్పు చేసుకునే నిరసన తెలిపారు .ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లు సమస్యలు పరిష్కారం చేయక పోవడం తమ ప్రభుత్వానికే సిగ్గుచేటు అని గ్రామాల్లో అన్ని తరగతుల ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అందుబాటులో ఉంటున్న కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం చెల్లించకుండా ఆర్తోషకాల పేరుతో వెట్టిచాకిరి చేయి0చు కోవడం రాష్ట్రంలో పరిపాలన పెట్టుబడిదారి విధానానికి నిదర్శనంగా కనబడుతున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ నిర్ణయించాలని ఈఎస్ఐ బీమా సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యల పరిష్కరించాలని పారితోషికం లేని పనులు ఆపాలని సమ్మె చేస్తున్న సందర్భంలో సమయంలో అధికారుల వేధింపులు ఆపాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటమ్మ, లలిత,నాయకులు జ్యోతి, జిల్లాలో ఉన్న ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మునుగోడును హైదరాబాదు సలహాలు అభివృద్ధి చేస్తాను మునుగోడు ఎమ్మెల్యే కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పుట్టపాక గ్రామంలో మండలానికి చెందిన 498 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు హామీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో పది నెలల్లోనే రూ.550 కోట్ల తో అభివృద్ధి పనులు మొదలయ్యాయన్నారు.ఇందులో సగం పనులు పూర్తయ్యాయని రాబోయే రోజులలో మునుగోడును హైదరాబాదు దీటుగా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భానుమతి వెంకటేష్,పిఎసిఎస్ చైర్మన్ జక్కిడీ జంగారెడ్డి,ఎంపీడీవో రాములు, తాసిల్దార్ కృష్ణ,సర్పంచ్ సామల భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు మర్రి వసంత, పలు గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రెటరీలో పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌లో చేరికల జాతర సాగుతోంది'



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

గత కొద్దిరోజులుగా ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్‌లో చేరికల జాతర కొనసాగుతుందని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం తుర్కపల్లి మండలం జ్యోతిరామ్ తండా, సంగ్యతండా ,దత్తాయిపల్లి గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 500 మంది కార్యకర్తలు నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు.పార్టి లో చేరిన వారందరికీ మహేందర్ రెడ్డి, కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సబ్బండ వర్గాలకు సమన్యాయం చేస్తున్నారని కొనియాడారు.కాంగ్రెస్ బిజెపి నాయకులు ఎన్ని కుయుక్తులు పడిన రాష్ట్ర పార్టీ అయినా బిఆర్ఎస్ హైట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఆలేరులో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి బారి మెజారిటీతో గెలవడం పక్కా అన్నారు.నియోజకవర్గం యువత మొత్తం బిఆర్ఎస్ వైపు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు పిన్నపరెడ్డి నరేందర్ రెడ్,బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు ఆర్ రమేష్ యాదవ్,జెడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ బద్దు నాయక్ ,దత్తాయపల్లి సర్పంచ్ రామ్మోహన్ శర్మ ,ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ,మాజీ ఎంపిటిసి రఘురాములు ,నాయకులు కృష్ణ యాదవ్ ,భాస్కర్ నాయక్ ,నవీన్ నాయకులు పాల్గొనగా పార్టీల చేరిన వారిలో నునావత్ రేణుక, నునావత్ సంధ్య, నోనావత్ లైలా, లకావత్ వెంకటేష్ నాయక్ ,లగావత్ దుర్గాప్రసాద్ ,జెర్రిపోతుల భాను ప్రసాద్, కోట వేణు ,ఎద్దు చందు, దేవరుప్పల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో గృహలక్ష్మి ప్రొసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలోని 432 మంది లబ్దిదారులకు గృహలక్ష్మి ప్రొసిడింగ్ కాపీలను అందజేశామని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అందజేస్తామన్నారు. రానివారు నిరాశ పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో ఛైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నవతెలంగాణ-చౌటుప్పల్

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సుర్కంటి నవీన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన క్రీడా సామాగ్రిని వారు యువకులకు అందజేశారు. క్రికెట్ కిట్లు, వాలీబాల్, రింగ్ బాల్స్, చెస్, షటిల్స్, స్కిప్పింగ్ తదితర క్రీడా వస్తువులు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానుగు ప్రవీణ్, భీమనపల్లి బిక్షం, పెద్దిరెడ్డి గోపాల్, లందగిరి వెంకటేశ్, గడగోటి మల్లేశం, వంగూరి నర్సింహా, సోమనగోని శివ, శంకర్ వరప్రసాద్, చిరగోని కిరణ్, భాస్కర్, సైదులు, రామచంద్రం, అంజయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

లయన్స్ క్లబ్, ఇన్ఫినిటీ ఎడ్యుకేషన్ మైగ్రేషన్ సర్వీస్ వారు 800 బ్లాంకెట్స్, 200 విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్ స్టేషనరీ కిట్స్ దాతలు తిమ్మపురం మధుసూదన్-సరళ , తిమ్మపురం సురేందర్ రెడ్డి-దీప్తి , అడేపు రవి-సబితా, వెన్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి - పూర్ణిమ అధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు తిమ్మపురం మహేందర్ రెడ్డి, మంజుల పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడ్ల సురేందర్ రెడ్డి, నకిరేకంటి రవీందర్, గోధుమల సోమప్ప, నకిరేకంటి నితిన్, మండల మహిళ అధ్యక్షురాలు గంజీ బాలమని, ఉదయ్ రాణి, శ్రావణ్ చారీ, ఉపేందర్ చారీ, గిరి, మధు, కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

నవతెలంగాణ భూదాన్ పోచంపల్లి



కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని స్వరాష్ట్రంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం పోచంపల్లి మండలంలోని జూలూరు గ్రామంలో భవన శంకుస్థాపనలు అంబేద్కర్ యువజన సంఘం ప్రారంభోత్సవం పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు ప్రగతి యువజన సంఘం భవన ప్రారంభోత్సవం చేసి అనంతరం ఆయన మాట్లాడారు. 9 ఏళ్ల కాలంలోని పోచంపల్లి అధిక నిధులు కేటాయించి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. 11వ వార్డు కౌన్సిలర్ కుడికాలు అఖిల బలరాం మాట్లాడుతూ 11వ వార్డులో ఎమ్మెల్యే ద్వారా నిధులు తీసుకొచ్చి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగులప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి సీత వెంకటేశం ప్రగతి యువజన సంఘం అధ్యక్షులు ఎలగందుల నరసింహ గౌరవాధ్యక్షులు సూర్య పల్లి రమేష్ మున్సిపల్ కౌన్సిలర్లు కుడికాల అఖిల బలరాం కర్నాటి రవి, గుండు మధు పెద్దల చక్రపాణి దేవరాయ్ కుమార్ ద్వా రెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి కొందరి కృష్ణ సురకంటి జ్యోతి రంగారెడ్డి పాల్గొన్నారు.


నేత బజార్ వెంటనే మంజూరు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పద్మశాలిలు తాము తమ కుటుంబ సభ్యులు తయారు చేనేత మరియు హ్యాండ్లూమ్ వస్త్రాలను దళారీల బాధనుండి విముక్తిపొందడానికి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నేత బజార్ ను వెంటనే మంజూరు చేయాలనీ పద్మశాలి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ భారతదేశంలో వ్యవసాయం తర్వాత అతిపెద్ద పరిశ్రమల చేనేత పరిశ్రమ మాత్రమే అని అలాంటి పద్మశాలీలు తయారు చేసిన వస్త్రాలను తామే ధర నిర్ణయించే అమ్మే విదంగా ఉండాలన్నారు. గతంలో మాదిరిగా సహకారా సంఘాలకు జీవం పోయాలని పద్మశాలి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్ తన ఆవేదనను వ్యక్తం చేస్తూ, మిర్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి హ్యాండ్లూమ్ మరియు టెరికాట్ క్లాత్ అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండ ఈ విషయాన్నీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి సిరిసిల్లలో ఉన్నటువంటి మరియు పోచంపల్లి లో ఏర్పాటు చేస్తాని సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిడ్డి సత్యం , సిరికొండ శ్రీనివాస్, వంగరి బాలనర్సయ్య , ఆడెపు రాజు,వంగరి లక్ష్మినారాయణ,నక్క పాండు కోడూరి పాండు, బోనగిరి నరేందర్, కైరంకొండ రమేష్, సిద్దుల కృష్ణ తదితరలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లుగా ఎంపికైన యువతకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన సంపత్, నరేష్‌లు, కానిస్టేబుల్లు గా ఎంపికవడంతో కుర్రారం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. జాల గ్రామంలో కానిస్టేబుల్‌గా ఎన్నికైన కర్ణాకర్‌ను గ్రామపంచాయతీ వద్ద సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కుర్రారం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు రావి కొండల్ రెడ్డి మాట్లాడుతూ కురారం గ్రామానికి చెందిన యువకులు సంపత్, నరేష్ లు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికవడం హర్షించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కురారం గ్రామ ఉపసర్పంచ్ బూత్కూరు నర్సిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు రేకులపల్లి మల్లారెడ్డి, కత్తుల అంజిరెడ్డి, రొండ్ల రాంరెడ్డి, పెంటపర్తి నారాయణరెడ్డి, పెంటపర్తి రాజిరెడ్డి, మల్లారెడ్డి, మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్ సునీత

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో పిఏసిఎస్ బ్యాంక్ ఆవరణలో, ఫార్మర్ ఆగ్రో మార్ట్ భవన నిర్మాణ పనులకి, శంకుస్థాపనకు కార్యక్రమానికి,ముఖ్య అతిథిగ ,ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల పి స్ సి ఎస్ బ్యాంక్ చైర్మన్, మొగులగాని మల్లేష్ గౌడ్, వైస్ చైర్మన్, చింతకింది, చంద్రకళ మురహరి,ఆలేరు మున్సిపల్ చైర్మన్ వ స్పురి శంకరయ్య , ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ, మండల, పట్టణ , అధ్యక్షులు ,గంగుల శ్రీనివాస్ , పుట్ట మల్లేష్ , బ్యాంక్ డైరెక్టర్లు, కట్టెగొమ్ముల. విద్యాసాగర్ రెడ్డి, గవ్వల నరసింహులు, బిసా. కృష్ణంరాజు, బైరపాక లక్ష్మి, ఆలేరు మున్సిపల్ 3 వార్డు కౌన్సిలర్ బేతి రాములు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ బింగి లావణ్య రవి, మాజీ ఎంపీపీ, కాసగళ్ళ అనసూర్య, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బీదాని బాలరాజు, యువజన నాయకులు బీజని మధు కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుర్గేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల రాజ్యాధికారాన్ని సాధించుకుంటాం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

రాష్ట్రంలో ముదిరాజుల జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయంగా రావలసిన వాటా, హక్కుల కోసం కదం తొక్కి రాజ్యాధికారాన్ని సాధించుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ యువజన సంఘం జిల్లా నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ముదిరాజ్ కూలీల ఆత్మగౌరవ బహిరంగ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సభకు దండు మల్కాపురం గ్రామం నుండి ముదిరాజ్ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లినట్టు తెలిపారు. వెళ్లిన వారిలో ముదిరాజ్ అధ్యక్షులు సోప్పరి మల్లేష్, పెరుమండ్ల వీరయ్య, మల్లయ్య, అంజి దేప బాబు, బడే నరసింహ, పోన్ని మహేష్, శేఖర్, లింగస్వామి ఉన్నారు.

జగన్నాథం ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-వలిగొండ

గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ చెర్క జగన్నాథం ఆశయాలను సాదించేందుకు నిరంతరం కృషి చేస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. ఆదివారం చెర్క జగన్నాథం 26వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. జగన్నాథం చిన్నతనంలోనే ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమం ద్వారా వామపక్ష భావాజాలానికి ఆకర్షితుడై గోకారం గ్రామంలో ప్రజా సమస్యలపై నిరంతరం పని చేసేవాడన్నారు. నేటి యువత అతన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్కురి రాంచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ, పట్టణ నాయకులు కొంతం తిర్మల్ రెడ్డి, వేముల లక్ష్మయ్య కవిడే కృష్ణ, మొగిలిపాక బొందయ్య అజ్జు పాషా, ఉప్పలయ్య పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్ గౌడ్

నవతెలంగాణ-బొమ్మలరామారం



యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కళ్లెం సాయికుమార్‌గౌడ్‌ను ఆదివారం కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సాయికుమార్‌ను నియమిస్తు నియమక పత్రాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ అందజేసి మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, ఆలేర్ నియోజకవర్గ ఇంచార్జి బీర్ల అయిలయ్య, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సాయికిరణ్‌రెడ్డి, మేకల, యాదేశ్ పాల్గొన్నారు.



ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లను పంపిణీ చేసిన ఎంపీపీ

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని బస్వాపురం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సొంత నిధులతో 18 సంవత్సరాలు నిండినటువంటి యువతి, యువకులకి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంలో భాగంగా లెర్నింగ్ పేపర్ లు మంజూరు అయిన అభ్యర్థులకి లెర్నింగ్ పేపర్ లను భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల-వెంకటస్వామి యాదవ్ అందజేశారు. ఆదివారం బస్వాపురం గ్రామంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కి సంబందించిన లెర్నింగ్ పేపర్ లను మంజూరైన అభ్యర్థులకి పంపిణీ చేసిన ఎంపీపీ గారు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తగిన జాగ్రత్తలతో డ్రైవింగ్ చేయాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల-శ్రీశైలం,గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య, ఉప సర్పంచ్ మచ్చ కరుణ-తిరుపతి,గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మర్రి వెంకటేశం,మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,మండల నాయకులు ఎనబోయిన సత్యనారాయణ, రాసాల శ్రీశైలం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎనబోయిన విజయ్,మచ్చ వెంకటనర్సు,మచ్చ బిక్షపతి, ఉడుత లక్ష్మిబాబు నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మండలంలోని తుక్కాపురం గ్రామంలో మండల ప్రజాపరిషత్ నిధుల ద్వారా నిర్మించినటువంటి స్కూల్ అదనపు తరగతిగదిని, సి సి రోడ్ ను ప్రారంభించిన భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల-వెంకటస్వామి యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య , గ్రామసర్పంచ్ నోముల పద్మ-మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ రాసాల మల్లేశం యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, జనగాం మహేష్,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా జింకల కుమార్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

యాదాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా జింకల కుమార్ నియామకమయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బర్రె నరేష్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్ అవైస్ చిస్తీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. పార్టీలో చురుకుగా పాల్గొంటున్నందుకు కుమార్ కు ఈ పదవిని కట్టబెట్టామని వారు తెలిపారు. పార్టీకి చేస్తున్న తమ సేవలను గుర్తించి తమకు ఈ పదవి కట్టబెట్టినందుకు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని కుమార్ అన్నారు నాకు సహకరించిన తెలంగాణ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమా అనిల్ కుమార్ రెడ్డిపోచంపల్లి టైగర్ తడక వెంకట్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు భరత లవ కుమార్ మర్రి నరసింహారెడ్డి గునిగంటి రమేష్ కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ఆదివారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాదగిరిగుట్ట, పదవ తరగతి 2004-2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అనంతరం గురువులు శ్యాంసుందరి, అంజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విద్యావతి, ప్రమీల, లలిత కుమారి, రేవతి, జయమ్మ, కృష్ణవేణి, రవీందర్ లను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరబోయిన మహేందర్, బూడిద చంద్రగిరి, బోర్ర రమేష్, స్వర్గం నరేష్, రావుల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, బూడిద శేఖర్, కోట విజయ్, మాటురి శేఖర్, ఆరే రాజేష్, భాస్కర్, మచ్చ సంతోష్, రాజు, వెంకటేష్, నాగరాజు, పాండు, నర్సింగ్, మంజుల, కవిత, ఉమ, హిమబిందు, శ్రీవిద్య, భవాని, అందాలు, శ్రుతి, నిర్మల, చందన, ప్రవళిక పాల్గొన్నారు.

జానయ్య యాదవ్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయం

నవతెలంగాణ-సూర్యాపేట

రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వట్టె జానయ్య యాదవ్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి,13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఆదివారం స్థానిక గాంధీనగర్‌లోని బీఎస్పీ అభ్యర్థి, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ నివాసంలో జరిగిన బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు.బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సూర్యాపేట నియోజకవర్గ బహుజన బిడ్డలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో అరాచక పాలనను అంతం చేయడానికి ఓటు అనే ఆయుధంతో బహుజనులు సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దం అశోక్‌రెడ్డి, చాంద్ పాషా,దేశగని సాంబశివగౌడ్, బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇన్‌చార్జి చేడపంగు రవికుమార్, కొండ భీమయ్యగౌడ్, జిల్లా అధ్యక్షులు, జిల్లా జనరల్ సెక్రెటరీ దాసరి శ్రీను,జిల్లా ట్రెజరర్ దాసరి రాములు, జిల్లా మహిళా కన్వీనర్ వెంపటి నాగమణి , జిల్లా నాయకులు నకిరేకంటి వెంకన్న, నియోజకవర్గ నాయకులు స్టాలిన్ అంబేద్కర్, పెడమర్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస విద్య నేర్పించాలి'

చిట్యాలటౌన్ : విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాస విద్యను గురువులు నేర్పించాల్సిన అవసరం ఉందని ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రయివేట్ పాఠశాల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజ్ఞానంతో పాటు విద్యార్థులకు వినయం నేర్పించాలన్నారు. శ్రమించే వ్యక్తి దేనినైనా సాధిస్తాడని శ్రమించే తత్వాన్ని విద్యార్థుల్లో నేర్పించాలని వెంకట్‌రెడ్డి సూచించారు. మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సత్ప్రవర్తన కలిగిన భావి పౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ట్రస్మా అధ్యక్షుడు ఎండీ. జమీరుద్దీన్, జిల్లా శాఖ అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్, మండల విద్యాధికారి నరసింహ, డివిజన్ అధ్యక్షుడు అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి, ఎండి .ఫయాసుద్దీన్, నాయకులు పోలోజు నాగేందర్, నాయకులు ఎన్ఎఫ్.సుందర్ రాజ్, గట్టు అలెగ్జాండర్ రెడ్డి, శంకర్, శ్రీధర్, జూలకంటి వేణు గోపాల్ రెడ్డి,గడ్డం విశ్వనాథ్, ఆనంద్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 74 మంది ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

రూ.2,526.22 కోట్లతో..
నియోజకవర్గ అభివృద్ధి



- సంక్షేమ పథకాల అమలులో అగ్ర భాగం
- మిర్యాలగూడ జిల్లా సాధనకు కృషి
- కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయండి
- నవతెలంగాణతో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నాను. ఇప్పటి వరకు 2,526.22 కోట్లతో అభివృద్ధి పనులు చేశాము.. సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించడంలో అగ్రభాగంగా నిలిచాము.. అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. ఈనెల 10న మిర్యాలగూడ నియోజకవర్గంలో ఐటీ, పురపాలకశాఖ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట తారక రామారావు(కేటీఆర్) పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లు చేస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు నవతెలంగాణతో మాట్లాడారు.



మిర్యాలగూడ నియోజవర్గంలో అభివృద్ధి ఎలా ఉంది?

మిషన్ కాకతీయ పథకంలో 117 చెరువులను 100 కోట్ల 68 లక్షల రూపాయలతో పునరుద్ధరణ పనులు చేపట్టాం. మిషన్ భగీరథ పథకంలో 428 కోట్ల 37 లక్షల వ్యయంతో 119 గ్రామ పంచాయతీల్లో 236 నివాస ప్రాంతాల్లో 305 ఓవర్ హెడ్ ట్యాంకులు, ఇంటింటికీ పైపులైన్లతో సురక్షితమై తాగునీరు సరఫరా అందిస్తున్నాం. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో 558 కోట్ల 44 లక్షలతో 5 ఎత్తిపోతల పథకాల ద్వారా 28 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. దామరచర్ల మండలంలో వీర్లపాలెం, కేశపురం, బొత్తలపాలెం ఎత్తిపోతల పథకం అడవిదేవుపల్లి, వేములపల్లిలో ఒక్కో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించాం. మూసీ, పాలేరు వాగులపై, తుంగపాడు బంధంపై, స్థానిక నీటి వనరుల పెంపుపై 68 కోట్ల 86 లక్షలతో 12 చెక్ డ్యామ్‌ల నిర్మాణం, మూసీ వెంట ఆధునికీకరణ పనులు చేపట్టాం.



విద్యారంగంలో...

విద్యారంగంలో 47 కోట్ల 77 లక్షల రూపాయలతో 10 గురుకుల పాఠశాలలు,

4

కస్తూర్బా బాలికల

గురుకులాలు, 3

తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 5 వేల 516 మంది విద్యార్థి, విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం లక్షా 25 వేలు వ్యయం చేస్తోంది. నియోజకవర్గంలో తుంగపాడు వద్ద మోడల్ స్కూల్, అన్ని మండల కేంద్రాలకు కస్తూర్బా పాఠశాలలు, కొత్త భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. 44 మంది విద్యార్థులకు 20 లక్షల చొప్పున 8 కోట్ల 80 లక్షలు మంజూరు చెయ్యడం జరిగింది.

మన ఊరు- మన బడి పథకంలో

నియోజకవర్గంలో 70 పాఠశాలలను 27 కోట్ల 18 లక్షల రూపాయలతో పునరుద్ధరణ పనులు. దామరచర్లలో 4.6 కోట్ల రూపాయలతో గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం చేపట్టాం.

వైద్య రంగంలో...

మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో 14.6 కోట్ల రూపాయలతో అదనపు భవనాల నిర్మాణం, మరో 100 వంద పడకలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రజలకు తక్షణ వైద్యసేవలకోసం 28 పల్లె దవాఖానాలు, 3 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. మొత్తం మీద 22 కోట్ల రూపాయలతో వైద్య రంగ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నాం.

విద్యుత్ రంగంలో...

నియోజకవర్గంలో 473 కోట్ల 88 లక్షల రూపాయలతో వ్యయంతో విద్యుత్ సరఫరా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. పట్టణ శివారులో 440 కేవి సబ్ స్టేషన్ , 8 ఎనిమిది 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం, విద్యుత్ లైన్ల ఏర్పాటు చేశాం.

మున్సిపాలిటీలో...

మిర్యాలగూడ మున్సిపాలిటిలో 437 కోట్ల 54 లక్షలతో పలు అభివృద్ధి పనులు, ప్రధాన రహదారుల విస్తరణ, పట్టణంలో పలు జంక్షన్లు, ఫ్లై ఓవర్ సుందరీకరణ, సాగర్ రోడ్డు, నల్లగొండ రోడ్డులో సెంట్రల్ లైటింగ్, పార్కులు, ఇండోర్ స్టేడియం, రవీంద్రభారతి, వెజ్-నాన్ వెజ్ మార్కెట్, వివిధ కుల సంఘాలకు ఆత్మీయ భవనాలు నిర్మించాం. మినీ ట్యాంక్ బండ్‌గా 15 కోట్ల 72 లక్షలతో పందిర్లపల్లి చెరువు పునరుద్ధరణ, బతుకమ్మ ఘాట్, బోటింగ్, పార్కులు, ట్యాంక్ బండ్ కట్ట బలోపేతం, శివాలయం పరిసరాల సుందరీకరణ, నల్లగొండ రోడ్డు నుంచి 4 లైన్లుగా రోడ్డు విస్తరణ పనులు చేశాం.

పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో...

పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 222 కోట్ల 39 లక్షల రూపాయలు,



రోడ్లు, భవనాల శాఖా ఆధ్వర్యంలో 362 కోట్ల 36 లక్షల రూపాయలతో నియోజకవర్గంలో గ్రామీణ రహదారులు, గ్రామాల్లో అంతర్గత సీసీ రహదారులు, లింకు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 2014-2023 మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం 2959 కోట్ల 74 లక్షల రూపాయలతో అభివృద్ధి చేశాం.

సంక్షేమ పథకాలలో...

ఆసరా పెన్షన్లు

మిర్యాలగూడ నియోజకవర్గంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఆసరాగా 36 వేల 894 మందికి ప్రతి నెల 7 కోట్ల 80 లక్షల 59 వేల 828 రూపాయలు ప్రభుత్వం అందజేస్తోంది. పదేళ్లలో 680 కోట్ల 76 లక్షల 4 వేల 96 రూపాయలు పంపిణీ చేశాము. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల్ రూ.2,016 వికలాంగులకు రూ.4,016 పెన్షన్ ప్రతి నెల అందిస్తున్నాం.

పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు...

తెలంగాణ పల్లె ప్రగతిలో కార్యక్రమంలో నియోజకవర్గం వ్యాప్తంగా 15 కోట్ల రూపాయలతో 114 వైకుంఠధామాలు, 2 కోట్ల 90 లక్షల రూపాయలతో 121 కంపోస్టు షెడ్లు, 6 కోట్ల 50 లక్షల రూపాయలతో 116 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశాం.

రైతుబంధు పథకం, రైతుబీమా..

రైతుబంధు పథకం ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గంలో 706 కోట్ల 47 లక్షల రూపాయలను 5 వేల 243 కోట్ల 99 లక్షల రూపాయలను 62 వేల787 మంది రైతులకు అందజేశాం. రైతుబీమా ప్రీమియం 37 వేల మందికి 69 కోట్ల 85 లక్షలు చెల్లింపు. వివిధ కారణాలతో 734 మంది రైతులు మృతి చెందితే, రైతుబీమాతో వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచింది. ఒక్కో కుటుంబానికి 5 లక్షల ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు.

రైతు వేదిక నిర్మాణం...

ఒక్కో రైతువేదిక 22 లక్షలు, పంచాయతీ భవనాలకు 20 లక్షల రూపాయలు కేటాయించారు. మొత్తంగా 28 కోట్ల 8 లక్షల 39 వేల 938 రూపాయలు వ్యయంతో నియోజకవర్గంలో 16 రైతువేదికలను 3 కోట్ల 52 లక్షల రూపాయలతో, 35 గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించాం.

రైతు రుణమాఫీ...

రైతు రుణమాఫీలో భాగంగా 8 వేల 745 మంది రైతులకు 156 కోట్ల 5 లక్షల 79 వేల రూపాయలు అందించారు. (52 కోట్ల 1 లక్ష 93 వేలు గా ఉంది) పోడు పట్టాల పంపిణీలో భాగంగా 758 మంది లబ్ధిదారులకు 1422 ఎకరాలు పంపిణీ చేశారు. 142 కోట్ల 20 లక్షల రూపాయల మేర రైతులకు ప్రయోజనం దక్కింది.

కల్యాణ లక్ష్మీ/ షాదీ ముబారక్ పథకం

కల్యాణ లక్ష్మీ/ షాదీ ముబారక్ పథకం ద్వారా 9,325 మందికి 82 కోట్ల 58 లక్షల రూపాయలు అందించారు. ప్రతి పేదింటి మహాలక్ష్మికి, ప్రభుత్వ కానుకగా లక్ష 16 రూపాయలు అందిస్తున్నారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకంగా 75 జంటలకు కోటి 87 లక్షల 50 వేలు పంపిణీ చేసాం.

ముఖ్యమంత్రి సహాయ నిధి

ముఖ్యమంత్రి సహాయ నిధి 33 కోట్ల 19 లక్షల రూపాయలతో 5 వేల 33 మందికి వైద్యసేవలకు ఆర్థికసాయం అందించడం జరిగిందన్నారు. మత్స్యకారుల సంక్షేమం (చేపల పెంపకం) నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఏడాది 80కి పైగా చెరువుల్లో చేప పిల్లలను పెంచడం జరిగింది. ఇప్పటి వరకు 4 కోట్ల 54 లక్షల రూపాయలతో, 3 కోట్ల 75 లక్షల చేప పిల్లలను పెంచడం జరిగింది.

గొర్రెల పెంపకం...యాదవుల సంక్షేమం..

మిర్యాలగూడ నియోజకవర్గంలో యాదవుల సంక్షేమానికి గొర్రెల పెంపకం ద్వారా ఇప్పటి వరకు 75 కోట్ల 75 లక్షల రూపాయలతో 5248 గొర్రెల యూనిట్లను పంపిణీ చేశాం. గొర్రెల పెంపకంతో మాసం ఉత్పత్తి పెరిగింది. గులాబీ విప్లవంగా చెప్పుకొంటున్నారు.

గృహలక్ష్మి పథకం...

గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 3 లక్షల ఆర్థికసాయం అందిస్తోంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో 3 వేల మందికి 90 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల పంపిణీ చేశారు.

బీసీ సంక్షేమం...

ప్రతి కుల వృత్తిదారుడికి లక్ష రూపాయల సబ్సిడీ అందిస్తున్నారు. ప్రతి నెల 300 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల సాయం అందించనున్నారు. ఇప్పటి వరకు 600 మందికి పంపిణీ జరిగింది. నాయిబ్రాహ్మణులకు, రజకులకు ఉచిత విద్యుత్, రజకులకు ఇస్త్రీ పెట్టెలు ఉచితంగా అందించడం జరిగింది. నియోజకవర్గంలో 249 రజకులకు ఉచిత విద్యుత్ పథకంలో 18 లక్షల 75 వేల 106 రూపాయల సాయం, 952 మంది నాయీ బ్రాహ్మణులకు 64 లక్షల 6 వేల 570 రూపాయల ఆర్థికసాయం అందించాం. కోటి రూపాయలతో జ్యోతీరావు పూలే భవనం , 10 లక్షలతో యాదవ సంఘం భవనం, ముఖ్యమంత్రి ఓవర్ సీస్ స్కాలర్ షిప్ పథకం ద్వారా 24 మంది విద్యార్థులకు 4 కోట్ల 40 లక్షలు



మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి 120 మందికి లక్ష రూపాయల చొప్పున 1 కోటి 20 లక్షలు పంపిణీ చేశాము. మైనార్టీ రుణాల పంపిణీలో భాగంగా 39 మందికి 37 లక్షల 80 వేలు పంపిణ చేయడం జరిగిందన్నారు. 2014-2023 మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం 2,526 కోట్ల 22 లక్షల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు.

'సమరశీల ఉద్యమాల ద్వారానే జిల్లా సాధ్యం'

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు సమరశీల ఉద్యమాల ద్వారానే సాధ్యమని టీటీఎఫ్ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, బీజేపీ మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ భానావత్ రతన్ సింగ్‌నాయక్, జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అహ్మద్ మునీర్ షరీఫ్ అన్నారు. మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు ఆదివారం 8వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో క్లాత్ మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీలా మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రావు, ఉపాధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చీదళ్ల మాణిక్యం, కిషన్, ప్రసాద్, ముక్క ప్రదీప్, హరి ప్రసాద్, పాండు రంగయ్య,రామ నర్సయ్య రంగా వేంకటేశ్వర్లు, బీజేపీ నాయకుల పులి విద్యాసాగర్, విజయ్ నాయక్, నాగిరెడ్డి, సుబ్రమణ్యం,నాగరాజు, సీతారాంరెడ్డి, నరేష్, రమేశ్‌లు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తెలంగాణ ఉద్యమం సాగిన రీతిలో మిర్యాలగూడ జిల్లా సాధన ఉద్యమం కొనసాగాలని సూచించారు. మంత్రి కేటీఆర్ మిర్యాలగూడలో వచ్చే సందర్భంలో జిల్లా ప్రకటన చేయాలని కోరారు. దీక్షలకు రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, మధు, గణేష్, రాము, రాజీ, సతీష్, శ్రీను, మదన్, భానుమూర్తి, ప్రసాద్, గోపి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ రాజు, దశరథ్ నాయక్, దాసరాజు జయరాజు, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు పోగుల సందీప్, తాజ్ బాబా, అమీర్ అలీ, జనిపాష, రవి కుమార్, అజహర్, శ్రీను, అలేముద్దిన్, గౌరు శ్రీనివాస్ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో మీడియా సేవలు అత్యంత కీలకం

నవతెలంగాణ-కోదాడరూరల్

సమాజంలో మీడియా సేవలు అత్యంత కీలకమని డీఎస్పీ ప్రకాష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ కమిటీ అతిథిగృహంలో మీడియా వారి వాహనాల గుర్తింపు కార్డుల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేయడంలో మీడియా పాత్ర ఎంతో ఉందన్నారు.మీడియా వారి విధి నిర్వహణలో పోలీస్ వారి సహకారం ఉంటుందన్నారు. వాట్సాప్ గ్రూపులో శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే తప్పుడు సమాచారాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని,ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలు గంజాయి ఇతర మాదకద్రవ్యాలు అక్రమంగా డబ్బు రవాణా తదితర అంశాలపై పోలీసు నిఘా పెంచామన్నారు. ఇటువంటి కార్యకలాపాలపై మీడియా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్నగౌడ్ మాట్లాడుతూ మీడియా సేవలకు పోలీసుల సహకారం ఉండాలన్నారు .సమాచార సేకరణకు వెళ్లే మీడియా ప్రతినిధులకు పోలీసుల ద్వారా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఎన్నికల నిర్వహణలో పోలీస్ యంత్రాంగానికి మీడియా సహకారం అందిస్తామన్నారు.అనంతరం డీఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, యూనియన్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ, సీనియార్ జర్నలిస్టు పల్లా రామకృష్ణ, వెన్నబోయిన పూర్ణచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

10న మంత్రి కేటీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమలు, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 10న మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. సభ స్థలాన్ని ఆదివారం ఎమ్మెల్యే భాస్కరరావు, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభ స్థలం వద్ద మంచినీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి ఆటంకాలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్దార్థ, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, డీఎస్పీ వెంకటగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

సీఎం కేసీఆర్ కేసీఆర్ దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అమలు చేసిన దళిత బంధు పథకాన్ని నియోజకవర్గంలోని దళితులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కోరారు.ఆదివారం తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని తన నివాసంలో తుంగతుర్తి,నాగారం మండలాలకు చెందిన లబ్దిదారులకు దళితబంధు పై నిర్వహించిన అవగాహనసదస్సునుద్దేశించి ఆయన మాట్లాడారు.గ్రామీణప్రాంతాల్లో ఉన్న నిరుపేద దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దళితబంధు పథకాన్ని అమలు చేశారన్నారు. ఈ పథకంలో ఎంపికైన లబ్దిదారులు తమకు అనుకూలమైన యూనిట్లను ఎంపిక చేసుకోవాలని కోరారు.ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాగారం మండల అధ్యక్షులు కల్లట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, గుండగాని అంబయ్య, చిల్లర చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవలో ఆర్యవైశ్యులు ముందంజ

- రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



ఆర్యవైశ్యులు వ్యాపారరంగంలోనే కాకుండా సమాజ సేవలో ముందుంటారని రైస్‌మిల్లర్స్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. ఆదివారం స్థానిక సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కలకోట వారి రికాన్ మహోత్సవంలో ఆయన మాట్లాడారు. ఆర్య వైశ్యులు ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవారంగంలోనూ ముందుంటారని కొనియాడారు.తను సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత పేదవారికి సహాయం చేయాలని ఆలోచన ఎక్కువగా ఆర్యవైశ్యుల్లోనే ముందుంటారని తెలిపారు.ఆర్యవైశ్యులు స్వచ్ఛంద సంస్థలు నెలకొల్పి తమ వంతు సహకారాన్ని పేద ప్రజలకు అందించడం అభినందనీమన్నారు.సూర్యాపేట ఆర్యవైశ్యులు జిల్లాలో సేవా రంగంలో ముందున్నారని కొనియాడారు. పేద ప్రజలకు సహాయం అందించడంలో నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా, మీలా మహదేవ్, అనంతుల ప్రభాకర్, మీలా వాసుదేవ్, గోపారపు రాజు, దేవరశెట్టి సత్యనారాయణ, చల్లా లక్ష్మీకాంత్, రాచకొండ శ్రీనివాస్, సింగిరి కొండ రవీందర్, బండారు సత్యనారాయణ, రుద్రంగి రవిశశి, సవరాల సత్యనారాయణ, గుండా శ్రీదేవి, మీలా వంశీ, వాసవియన్స్ కలకోట లక్ష్మయ్య వంగవీటి గురునాథం,వెంపటి శబరి, బెలిదే శ్రీనివాసు,బజ్జూరి శ్రీనివాస్, కలకోట అనిత, మీలా వీరమని, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, గుండా మురళి, కోటగిరి రామకృష్ణ,తల్లాడ సోమయ్య, మంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ మాదిగలకే కేటాయించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తుంగతుర్తి నుండి కాంగ్రెస్ టికెట్ స్థానిక మాదిగలకే ఇవ్వాలని కోరుతూ ఆదివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానికేతరులు ఎమ్మెల్యే అయితే ప్రజల మానప్రాణాలకు రక్షణ ఉండదని, అక్రమ ఇసుక రవాణాతో సహజ వనరులను కూడా కాపాడలేరన్నారు.తుంగతుర్తి నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయినప్పటి నుండి స్థానిక మాదిగలకు ఎమ్మెల్యే అవకాశం రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవికాల్వ ఉపసర్పంచ్ గంగరాజు, మండల నాయకులు లింగమల్లు, బండారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ బీర్ల ఐలయ్యకు మహిళల ఘన స్వాగతం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రానికి ఆదివారం వచ్చిన ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యకు మహిళలు బతుకమ్మ ఆడుతూ ఘన స్వాగతం పలికారు. రాజపేట అతిథి గృహంలో పలు గ్రామాల నుంచి మహిళలు వివిధ పార్టీలలోని నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా పార్టీలో చేరబోయే మహిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బతుకమ్మ ఆడుతూ స్వాగతం పలికారు.



ఆలయాన్ని తొలగించొద్దని మహిళల నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని రైల్వే గేట్ సమీపంలో గౌరీ దేవమ్మ ఆలయాన్ని రోడ్డు వెడల్పు లో భాగంగా , తొలగించోద్దని కోరుతూ ఆలేరు పట్టణంలో ఆదివారం మహిళలు, స్థానికులు , ఆలయం ముందు నిరసన తెలియజేశారు. ఆలయం పురాతన చరిత్ర గలదని, చరిత్ర గలదని, యధావిధిగా ఉంచాలని అధికారులను , ప్రజా ప్రతినిధులను కోరారు. స్థానిక నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సమ్మక్క , మల్రెడీ, నరసింహారెడ్డి, పూల. మహేందర్, గాండ్ల. రమేష్, ఎలుగల శివ ,మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎనిమిది కన్‌ఫామ్
4 పరిశీలనలో...!



- మిగిలిన చోట్ల రెండేసి పేర్లు
- ఖరారైన కాంగ్రెస్ జాబితా
- కసరత్తు చేస్తున్న ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ
- 10 తర్వాత జాబితా వెల్లడి
- పొత్తుపై వామపక్షాలతో చర్చలు

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకుగాను ఎనిమిది నియోజకవర్గాలలో ఒక్కరి పేరుతో ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ ఖరారు చేసినట్లు తెలిసింది. ఆదివారం ఢిల్లీలో జరిగిన స్క్రీనింగ్ కమిటీలో ఎనిమిది పేర్లను ఖరారు చేశారు.

నవతెలంగాణ-మిర్యాలగూడ

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకుగాను ఎనిమిది నియోజకవర్గాలలో ఒక్కరి పేరుతో ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ ఖరారు చేసినట్లు తెలిసింది. ఆదివారం ఢిల్లీలో జరిగిన స్క్రీనింగ్ కమిటీలో ఎనిమిది పేర్లను ఖరారు చేశారు. మిగిలిన నాలుగు నియోజకవర్గాలలో ఒకరు, ఇద్దరు, ముగ్గురు పేర్లను ఖరారు చేసి ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీకు నివేదిక ఇచ్చినట్లు సమాచారం. ఆ నియోజకవర్గాలలో ఫ్లాష్ సర్వే ఆధారంగా, సామాజిక సమీకరణాలు, వామపక్షాల పొత్తుల చర్చల అనంతరం అభ్యర్థుల పేరును ఖరారు చేయనుంది. ఈనెల 10 తర్వాత మొదటి విడతలో ఉమ్మడి జిల్లా నుండి ఎనిమిది మందిని పేర్లను ప్రకటించనున్నారు. సామాజిక సమీకరణలు పరిగణలోకి తీసుకొని, వామపక్షాలతో చర్చలు జరిపి తదనంతరం మిగిలిన నాలుగు నియోజకవర్గాలలో రెండో జాబితాలో ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ పీసీసీ నేత ఒకరు తెలిపారు.

ఖరారైన ఎనిమిది అభ్యర్థులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఇప్పటికే ఎనిమిది పేర్లను కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేశారు. ఇందులో నల్లగొండ నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హుజూర్‌నగర్ నుండి ఉత్తమ్

కుమార్‌రెడ్డి, కోదాడ నుంచి పద్మావతిరెడ్డి, నాగార్జునసాగర్ నుండి కుందూరు జయవీర్‌రెడ్డి, ఆలేరు నుంచి బీర్ల అయిలయ్య, దేవరకొండ నుంచి వడ్త్యా రమేష్‌నాయక్, నకిరేకల్ నుంచి వేముల వీరేశం, భువనగిరి నుండి కుంభంఅనిల్‌కుమార్‌రెడ్డి పేర్లు దాదాపు ఖరారయ్యాయి. సూర్యాపేట నుండి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి పేర్లు ప్రధానంగా పరిశీలనలలో ఉన్నాయి. తుంగతుర్తి నుంచి అద్దంకి దయాకర్, కొండేటి మల్లయ్య, మునుగోడు నుండి చల్లమల కృష్ణారెడ్డి పాల్వాయి స్రవంతి, ఉన్నం కైలాష్, మిర్యాలగూడ నుంచి బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు రఘువీరారెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

సామాజిక

సమీకరణాలను దృష్టిలో ఉంచుకున్నట్లయితే భువనగిరి పార్లమెంట్ నుండి ఆలేరు స్థానాన్ని బీసీకి కేటాయించడం వల్ల నల్లగొండ పార్లమెంటు పరిధిలోని ఏకైక ఆప్షన్ ఉన్న మిర్యాలగూడ స్థానాన్ని బీసీకి కేటాయించాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా వామపక్షాలతో పొత్తు కుదిరితే మిర్యాలగూడ స్థానాన్ని వామపక్షాలకు కేటాయించే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. వామపక్షాలకు వస్తే సీపీఐ(ఎం) నుండి జూలకంటి రంగారెడ్డి పోటీ చేసే అవకాశం ఉంది.

వామపక్ష లౌకికశక్తులను గెలిపించాలి

- అభివృద్ధి అంటే ప్రధాన రహదారులు కాదు
- అంతర్గత రోడ్లు,డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వచ్చే శాసనసభ ఎన్నికల్లో వామపక్ష లౌకిక శక్తుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హశం పిలుపునిచ్చారు. ఆదివారం 43 వ వార్డు డాక్టర్స్ కాలనీలో సీపీఐ(ఎం) 43 వ వార్డు శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హశం మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ మత రాజకీయాల ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ స్వాతంత్రాన్ని తాకట్టు పెడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తన అనునాయులకి దోచిపెడుతున్నాడన్నారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని, లౌకిక వామపక్ష శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండీ.సలీం మాట్లాడుతూ నల్లగొండ పట్టణం అభివృద్ధి చేస్తున్నామంటే రెండు ప్రధాన రహదారులు కాదు అని వార్డులలో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం 43 వ వార్డు డాక్టర్స్ కాలనీ అంతర్గత రోడ్లు డ్రైనేజీలను పరిశీలించారు. నటరాజ్ టాకీస్ నుండి డాక్టర్ పుల్లారావు



ఇంటి వరకు రోడ్డు డ్రైనేజీ, అజ్ హౌస్ ప్రాంతంలో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, పారిశుద్ధ్యం మురికి గుంటలు, పందులు, కుక్కలకు నిలయంగా మారినాయన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే ఈ ప్రాంతం సందర్శించి సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) శాఖ సభ్యులు మేకల రవీందర్ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, మహిళాశాఖ కార్యదర్శి కుంభం లక్ష్మమ్మ, వెంకన్న రాములు, విష్ణుమూర్తి, శివమ్మ, శ్యామల, ప్రసన్న, సాకే వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, సుగుణమ్మ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా పోరెడ్డి శ్రీనివాస్, అంజయ్య

నవతెలంగాణ-ఆలేరు టౌను

మున్నూరు కాపు సంఘం సమావేశం అంగం కార్యాలయం ఆవరణలో ఆదివారం పూర్వపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు యేలుగల. స్వామి, యేలుగల. అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆలేరు మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా యేలుగల. పాపయ్య,దీక్ష కార్యదర్శులుగా పోరెడ్డి. శ్రీనివాసు, యేలుగల. అంజయ్య, ఉపాధ్యక్షులుగా గాండ్ల .రమేష్ ,తోట. బాలరాజు, గుడారం . శ్రీనివాస్, కందుల.





యాదగిరి, సహాయ కార్యదర్శిగా ఎలుగల. శివ, కార్యదర్శులుగా సోమశిట్టి. మహేందర్, లక్కాకుల. ఉప్పలయ్య,మడికొండ. బాలరాజు, ప్రచార కార్యదర్శిగా , భాషెట్టి. రమేష్, కోశాధికారిగా, పత్తి. రాములు, కార్యవర్గం కార్యవర్గ సభ్యులుగా ఎలుగల. మహేందర్ ,పూల. మహేందర్, వెలుగల. జగన్ మోహన్, మన్నె. సంతోష్, యేలుగల. వెంకటేష్, జంగిటి.యాదగిరి, గౌరవ సలహాదారులుగా యేలుగల. స్వామి, చిరుగ. శ్రీనివాస్, యేలుగుల. కుమారస్వామి, పంతం. కృష్ణ, పగడాల రాంబాబు, సంగు భూపతి ఎన్నికయ్యారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి



- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-డిండి

సీఎం కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం డిండి మండలం దాసరినేమిలిపూర్ తండా, దాసరినేమిలిపూర్ గ్రామానికి చెందిన 60 మంది, కందుకూరు గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే తండాల రూపురేఖలు మారాయని తెలిపారు. రాష్ట్రంలోని గిరిజన తండాల తలరాతలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నమ్మించేందుకు వస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజలు తిప్పి కొట్టాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మాల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, అవిరినేని గోపాల్‌రావు, వెంకటయ్య, భగవంతురావు, ఎంపీటీసీ ఉప్పుగంటి శ్రీదేవిప్రశాంత్ రావు, సర్పంచ్ నర్సింహా, రాంరెడ్డి, బొడ్డుపల్లి సంజీవ, నూరి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న కేంద్రం బీజేపీ, రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయని బీఆర్ఎస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చైతన్య నగర్‌లో 7, 8 వార్డుల సీపీఐ(ఎం) శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తయ్య పాల్గొని మాట్లాడారు. రైతు కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొచ్చి కార్పొరేట్లకు గులాం గిరి చేస్తూ పేదల నడ్డి విరిచిన బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన హామీలు గృహలక్ష్మి, దళిత బంధు బీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప అర్హులకు అందడం లేదని ఆరోపించారు. నిరుద్యోగులకు నోటిఫికేషన్ వేయడం పరీక్షలు సరిగా నిర్వహించక రద్దు చేయడం తప్ప ఏ ఒక్కరికి ఉద్యోగం ఇచ్చింది లేదన్నారు.



నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీలు కలిసొచ్చే శక్తులతో కలిసి వచ్చే శాసనసభ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని తెలిపారు. సీపీఐ(ఎం) 7,8 వార్డుల శాఖ కార్యదర్శి మారగోని నగేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో శాఖా సభ్యులు ఎస్కే .మహబూబ్ అలీ, చింతల శోభన్, మారేపల్లి సత్తయ్య, ఓర్సు వెంకటేశ్వర్లు, మారగోని యాదయ్య, శివ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ నుండి బరాబర్ పోటీలో ఉంటా

- బీఆర్ఎస్ అసమ్మతినేత పిల్లి రామరాజుయాదవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న సందర్భంగా ఎన్నికల కోసం కనగల్ మండలం ముఖ్య కార్యకర్తలకు సంసిద్ధులు కావాలని, ఎమ్మెల్యేగా బరాబర్ పోటీలో ఉంటానని బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజు యాదవ్ తెలిపారు. ఆదివారం కనగల్ మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కనగల్ మండలంలోని 50 బూతులకు సంబంధించిన 2000 మంది ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నేతలు తనపై అనేక రకమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ఎవరు కూడా నమ్మవద్దని కార్యకర్తలకు సూచించారు. ముఖ్య కార్యకర్తలంతా సమన్వయంతో సర్దుబాటు చేసుకొని ఓట్లను రాబట్టుకోవడానికి అందరూ నిర్విరామంగా కృషి చేయాలని వారన్నారు. త్వరలోనే గుర్తును మీ ముందుకు తీసుకు వస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనగల్లు మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, వివిధ గ్రామాల బాధ్యులు పాల్గొన్నారు.



ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-తుర్కపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా తుర్కపల్లి మండలం పెద్దతండా గ్రామానికీ చెందినా ధనావత్ భాస్కర్ నాయక్ ను, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలం మాదపూర్ గ్రామానికి చెందిన కొమ్మురి శెట్టి నర్సింహులు ఆదివారం నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, బీర్ల అయిలయ్య నియామక పత్రం అంద జేశారు. నియామకానికి సహ కరించినా టీపీసీసీ అధ్యక్షులు శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గుడిపాటి మధుసూదన్ రెడ్డి , ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసరపు యాదగిరి గౌడ్, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ , మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడంట్ చాడ భాస్కర్ రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కానుగంటి శ్రీనివాస్, ధనవత్ మోహన్ బాబు నాయక్, సర్పంచ్ బానోత్ బాబు నాయక్, ఎన్.ఎస్.యూ.ఐ నియోజక వర్గ అధ్యక్షులు గడ్డమిది నిఖిల్ గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేశ్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దీరవత్ పట్టు నాయక్, ఎస్సిసెల్ అధ్యక్షులు సొన్నయిల రఘు, మండల ఉపాధ్యక్షులు భూక్యా రాజారాం నాయక్,సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేశ్,నాయకులు సురేందర్ నాయక్, శివ గౌడ్, ప్రవీణ్, ఆగబుషి, విజయ్ నాయక్, సాగర్, నరేందర్ శంకర్, వెంకటేశ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్‌గా ఎంపికైన సింధుకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

ఇటీవల ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో భువనగిరి పట్టణం అంబేద్కర్ నగర్ కి చెందిన గొనూరి సింధు కానిస్టేబుల్ గా ఎంపిక కావడంతో 2 వ వార్డు అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో సంఘం సభ్యులు సింధు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పోకల యాదగిరి, ప్రధాన కార్యదర్శి గోనురి శ్రీనివాస్, కోశాధికారి తోర్రి సురేష్, పోకల దశరథ, తొర్రి అనిల్, దండు నర్సింహ, నాగారం, నీరజ్, కొంగరి మహేష్, రెంటాల నాగయ్య, మనోహర్, బందెల అరుణ్ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్పు ,ఆలేరు శాసన సభ్యురాలు, గొంగిడి. సునీత మహేందర్ రెడ్డికి, రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రెవెన్యూ డివిజన్స్ సాధన కమిటీ కన్వీనర్, పసుపు నూరి, వీరేశం, కోకన్వీనర్. మొరిగాడి. చంద్ర శేఖర్, మామిడాల. బిక్షపతి, ఎంఏ.ఎగ్బాల్, చెక్క. వెంకటేష్, ఉప్పలయ్య, పాల్గొన్నారు.





జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రింట్ అండ్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులకు ఆదివారం, ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతో ప్రతిపక్షాల్లో వణుకు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చూసి ప్రతిపక్షాల్లో వణుకు పుడుతోందని మునుగోడు ఎమ్మెల్య కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం చండూరు, గట్టుప్పల మండలాల కు సంబంధించిన గృహ లక్ష్మి ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలల్లో బీటీ రోడ్లు, నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు పనులు జరుగుతున్నాయన్నారు. మళ్లీ మునుగోడు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మళ్లీ మీకు రుణపడి ఉంటానని, మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల వెంకన్న, కౌన్సిలర్లు వెంకన్న, అన్నెపర్తి శేకర్, ఎంపీడీఓ యకుబ్ నాయక్,, గుర్రం వెంకట్ రెడ్డి, బి ఆర్ స్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు గొరిగే సత్తయ్య, గ్రంధాలయ చైర్ పర్సన్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖం తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు డియస్సి- స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ ఉపాధ్యాయుల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఆన్లైన్ తరగతులు, స్టడీ మెటీరియల్, గ్రాండ్ టెస్ట్ లు నిర్వహిస్తున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతగల అభ్యర్థులు నేరుగా తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్, రోడ్ నెం.9, శ్రీనగర్ కాలనీ, ఎన్జీ కాలేజ్ బ్యాక్ సైడ్, నల్లగొండ నందు ఈనెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులను శిక్షణ తరగతులకు ఎంపిక చేసి, స్టడీ సర్కిల్ ఆన్లైన్ యాప్ ద్వారా యూజర్ ఐడి, పాస్ వర్డ్ అభ్యర్థులకు ఇచ్చి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు టియస్ బిసి స్టడీ సర్కిల్, నల్లగొండ లేదా 08682-220007 నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

శ్రీకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ ఆలేరు టౌన్

ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నార్మల్, మదర్ డైరీ చైర్మన్, లింగాల శ్రీకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆలేరు పట్టణంలో ఆదివారం పాలసీతలీకరణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, కందడి. అలివేలు, రంగారెడ్డి, కస్తూరి. పాండు, మదర్ డైరీ ఎండి. బి కృష్ణ, డీజీఎం శివకుమార్, పాల సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి, భాస్కర్ రెడ్డి , పి సతీష్ రెడ్డి, కే లక్ష్మారెడ్డి, కరికే మల్లేష్, బి మధు, దూడల సురేష్, పారిల్లి కృష్ణ, గడ్డం నాగరాజు, ఆలేరు పాల కేంద్రం మేనేజర్ చైతన్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు బరిసెట్టి వెంకటేశం, మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఆధ్వర్యంలో సుమారుగా 45 మంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, నాయకులు గరిసే రవి, పలుసం సతీష్,కొమ్మ రెడ్డి నరేష్ రెడ్డి, బోడ హరికృష్ణ, పులిపలుపుల రాములు,కొత్త జంగయ్య, నరసింహ, తోట గట్టయ్య, జక్కల కొమురయ్య,కొంతం వెంకటరెడ్డి,ఎలం నరసింహ, జక్కల ప్రభాకర్,రోశయ్య, నరసింహ,కంబాల ఎల్లయ్య, పురుగుల మల్లయ్య,మేడ బొయిన నరసింహ, యూత్ అధ్యక్షులు పోష బోయిన నరేష్, ఉపాధ్యక్షులు వల్లం నరేష్ పాల్గొన్నారు.

గ్యారంటీ కార్డు కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఆదివారం, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గ్యారంటీ కార్డును ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రచారంలో మండల ప్రధాన కార్యదర్శి దూసరి. మురళి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కలకుంట్ల.లోకేష్, ఉపాధ్యక్షులు. శివ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి రాహుల్ నాయక్, టౌన్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల. భాస్కర్, గుండ్లగూడెం. యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్. సాయికిరణ్,రాజేష్ నాయక్, ఈరసారపు. రాజు, చెక్కిళ్ల. రమేష్, ఈరసారపు. కార్తీక్,సాయి నాయక్, విజయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేవరకు కృషి చేస్తాం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ని 11వా వార్డ్ బొమ్మయి పల్లి లో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉప అధ్యక్షులు జిట్టా మల్లా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిటీకి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లో భాగంగా ఆరు గ్యారంటీ కార్డు ను ప్రచారం చెయ్యడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన స్కీమ్ లో అధికారం లో రాగానే అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమం లోబద్దం బుచ్చి రెడ్డి , మొగిలి నర్సింహా రెడ్డి , దాడిగే జంగులు , ఆవుల నర్సింహ్ బండి నరేష్ , పార్వతి మల్లేష్ , గురువు నాగరాజు , ఆవుల బిక్షపతి కట్టూరి బాలరాజు ,పార్వతి మహేష్ , గుండెబోన్ సుమన్ ,నక్కల లింగం , గుండెబోన్ పరశురాం ,పార్వతి మహేష్ , బండారి రాజేష్, పార్వతి శివ కుమార్ , గర్ధుల శ్రీశైలం , చింతల విజయ్ భారగవ , కన్నీబోయిన శివ శంకర్ , గజ్జి విష్ణు , కుతటి అరుణ్ పాల్గొన్నారు.

మోటర్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షునిగా నర్సింహ ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని నాగారంలో ఆదివారం మోటారు వాహన డ్రైవర్స్ యూనియన్ ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునికిగా పాలేర్ల నరసింహను,గౌరవ అధ్యక్షులుగా అవ్వ సత్తయ్య, ఉపాధ్యక్షులుగా సలీమ్ ,కొంపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వంగాల శ్రీనివాస్, కోశాధికారులుగా వంగాల లింగస్వామి, పాలేర్ల మహేష్, సహాయ కార్యదర్శిలుగా కొంపల్లి సతీష్ ,వంగాల మహిపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గంధ మల్ల పెద్ద కిష్టయ్య, కుటుంబ సభ్యులను బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ, గంధమల్ల అశోక్, మైనార్టీ అధ్యక్షులు ఎండి,ఇమ్రాన్ ఖాన్ ప్రధాన కార్యదర్శి చాడ.రాజు , ఉపాధ్యక్షులు వల్లపు.పరుశరాములు, వార్డు సభ్యులు గాండ్లమఠం.రాజశేఖర్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి. మహేష్, సీనియర్ నాయకులు అకుల .సోములు,బండ వీర మల్లయ్య, చిరబోయిన జగతయ్య, అకుల. రాఘవులు, కాటం. రాజు,గంధ మల్ల.కర్నాకర్, దాసరి .కృష్ణ, గంధ మల్ల నవీన్, ఓర్సు కళ్యాణ్, గంధ మల్ల చరణ్, ఓర్సు సాయి, గంధ మల్ల అశోక్ అంటగాల్ల భాను, పంజాల భాస్కర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి మధ్యాహ్న భోజన కార్మికుల వినతి



పెన్‌పహాడ్‌లో..

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సంఘం మండల అధ్యక్షురాలు చెరుకుపల్లి ధనలక్ష్మి, షేక్ అమ్మాని, శ్రావణి, వెంకటలక్ష్మి, భారతి, మానస, సుజాత, ధనమ్మ, నాగమ్మ, జ్యోతి, వెంకటమ్మ, మాధవి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏకలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు నర్సింగోజు గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అన్నపూర్ణమ్మ, సహాయకార్యదర్శి తిరుపతమ్మ, నాగమణి ,పుష్ప, బుజ్జి ,ఫాతిమా, పద్మ , కుసుమ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి :మండలకేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవననిర్మాణకార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్‌కె.యాకూబ్, ఉమా, భవాని, సైదమ్మ సుజాత, సైదమ్మ, భానోతు లక్ష్మీ, జయమ్మ, లక్ష్మీ, జయమ్మ డి .నాగమణి పాల్గొన్నారు.

కవిత చికిత్సకు సాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మూసి రోడ్‌లో నివాసం ఉంటున్న కానుకుర్తి కవిత బ్రెయిన్ స్ట్రోక్ వల్ల నల్లగొండ రివర్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ తెలుసుకొని ఆదివారం ఉదయం ఆస్పత్రికి వెళ్లి కవిత భర్త సత్యనారాయణకు రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన ఫౌండేషన్‌కు కవిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, రాసమల్ల శ్రీను, శ్రీకాంత్, విజయ్ విఠల్, సైదులు, నర్సింహ పాల్గొన్నారు.

వేముల వీరేశంకు అభినందనల వెల్లువ

నవతెలంగాణ-నకిరేకల్

ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్ వేముల వీరేశంను ఆదివారం వివిధ గ్రామాల నాయకులు తమ ఆలోచనలతో కలిసి వచ్చి అభినందించారు. నకిరేకల్ పట్టణానికి చెందిన సింగం రాములు తమ అనుచరులతో వీరేశమును మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తామని వీరేశంకు హామీ ఇచ్చారు. నూతనకల్ మండలం వెంకపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

దుర్గం ప్రభాకర్‌కు సన్మానం

నవతెలంగాణ-చివ్వేంల

మండలంలోని ఖాశీంపేట,4వ వార్డులో నందుఆదివారం బేతెస్థ ప్రార్ధన మందిరంలో ప్రపంచ పాస్టర్స్ ప్రశంస దినోత్సవాన్ని సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్‌ను,పాస్టర్ కొమ్ము హోసన్నా, పాస్టర్ మేరుగు సురేష్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్, ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్ పాస్టర్ కొమ్ము హోసన్నా, పాస్టర్ మేరుగు సురేష్‌కు నూతన వస్త్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాససాగర్,ఆదిమల్ల బాబు, మామిడి ఉపేందర్,మీసాల తీతు,బొంత రాజు, యడవెల్లి యేసుపాదం, మిర్యాల కళింగరెడ్డి, కత్తులసుధాకర్, అబ్రహం, పేతురు, మామిడి విజయ్, వల్లెపు సురేష్, నల్లమాద ఉపేందర్, అంజి,భాస్కర్,అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-రామన్నపేట

నేడు నిర్వహించనున్న చలో హైదరాబాదు ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించే వికలాంగుల మహాధర్నాలను జయప్రదం చేయాలని ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని నిదానపల్లి, బోగారం గ్రామంలో ఆదివారం వికలాంగుల మహాధర్నా కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు నూతి నరసింహ, నిదనపల్లి గ్రామ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, గ్రామ కార్యదర్శి బి యాదయ్య, కొండ జయమ్మ, బాషమల్ల ప్రభుదాసు, బొడ్డుపల్లి కోటయ్య, బోగారం గ్రామ అధ్యక్షులు గండూరి యాదగిరి, బోగారం గ్రామ కార్యదర్శి వనం ఆంజనేయులు, రమేష్, ఇంద్రపాల నగరం గ్రామ కార్యదర్శి గోయికారి నర్సోజి, పగడాల లక్ష్మి, గర్దాసు రవి, పుట్టల మల్లయ్య, గర్దాసు నరహరి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామ ఉప సర్పంచ్ సాయిలు కుమారుడు శివరాత్రి కృష్ణ ప్రమాదవశాత్తు ఇటీవలే మరణించగా విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి అక్కడికి వెళ్లి శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరులోని 12వ వార్డులో బతుకమ్మ చీరాల పంపిణీ, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 3వ కౌన్సిలర్ బెతి. రాములు,ఆత్మ చైర్మన్ జల్లి. నరసింహులు, వార్డు అధ్యక్షులు ఆలేటి కిషన్, బింగి నర్సింలు, జింకల భరత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మహేంద్ర యువసేన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం కొండేరు చెరువు గ్రామంలో మహేంద్ర యువసేన కమిటీ మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు గ్రామ శాఖ అధ్యక్షులు తోకల నరసింహులుల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా కర్రే కరుణాకర్, ఉపాధ్యక్షులుగా ఉచ్చంతల రాకేష్, సెక్రెటరీ జనరల్ గా గాజే ప్రశాంత్ , ప్రధాన కార్యదర్శిగా తోకల భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బచ్చం మహేందర్, కార్యదర్శిగా తోకల, నరసింహులు కోశాధికారిగా ఎల్మ రాజు, కార్యవర్గ సభ్యులు కర్రే చిన్న గణేష్ గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు కనకయ్య, ఉప సర్పంచ్ పండుగ పెద్దులు, మాజీ సర్పంచ్ ఉప్పరి నరేష్, పిట్టల ఆంజనేయులు, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు, సిరిపంగ మహేష్, మాలోత్ శ్రీకాంత్ , టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

నవతెలంగాణ-దేవరకొండ

రానున్న అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు, శాంతి భద్రతల దృష్ట్యా దేవరకొండ పోలీస్ ఆధ్వర్యంలో ఆదివారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన కవాతును డీఎస్పీ గిరిబాబు ప్రారంభించారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీస్ నిఘా ఉంటుందని డీఎస్పీ తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణంలోని 20 వార్డులలో వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగభూషణరావు, రూరల్ సీఐ సురేష్, ఎస్సై సతీష్, డివిజన్లోని సిఐలు, ఎస్ఐలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.